


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 309 | కర్నూలు | మంగళవారం డిసెంబర్ 09 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన

**కొన్ని కంపెనీలు రాష్ట్రాన్ని వీడాయి**
**ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది**
**ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం**
**ఆర్థిక నివేదికను విడుదల చేసిన సిఎం చంద్రబాబు**

అమరావతి,డిసెంబర్8(శ్రీచక్ర) : వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా పాలన దెబ్బకు ఆంధప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. విధ్వంసమైన ఆంధప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలు గుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో



అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని చంద్రబాబు దుయ్యబట్టారు.ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధ నాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. ఽ అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు.

# చర్చ ఏదైనా నెహ్రూ పేరు ప్రస్తావిస్తూనే ఉన్నారు...

**మోదీకి గౌరవ్ గొగోయ్ కౌంటర్**

న్యూఢిల్లీ: (శ్రీచక్ర) వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి జాతీయగీతం చేసిందని లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోయ్ అన్నారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన పాల్గొన్నారు. పండిట్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విమర్శలకు స్పందిస్తూ.. చర్చ ఏదైనా నెహ్రూ పేరు వాడకుండా మోదీ ప్రసంగం ఉండటం లేదన్నారు.'వందేమాతరం గీతానికి కాంగ్రెస్ సపోర్ట్ చేసింది. ఎంతో ప్రాధాన్యతనిచ్చి జాతీయగీతం చేసింది. ప్రధాని ప్రతి డిబేట్‌లోనూ నెహ్రూ పేరు, కాంగ్రెస్ పేరు వాడుకుంటారు. ఆపరేషన్ సింధూర్‌పై చర్చలో పండిట్ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస్ పేరు 50 సార్లు వాడారు. 75వ రాజ్యాంగ దినోత్సవంలో నెహ్రూ పేరు 15 సార్లు, కాంగ్రెస్ పేరు 26 సార్లు వాడారు. 2022లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో



నెహ్రూ పేరు 20 సార్లు ఉపయోగించారు. మోదీకి, ఆయన టీమ్‌కు నేను ఒకటి చెప్పదలచుకున్నాను. మీరెంత కష్టపడినా సరే పండిట్ నెహ్రూజీ దేశానికి అందించిన సేవలపై ఎలాంటి మరక అంటదు' అని గౌరవ్ గొగోయ్ అన్నారు.ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని, వాటి గురించి ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడరని, ఢిల్లీ పేలుళ్ల ప్రస్తావనే లేదని, ఢిల్లీ అయినా పహల్గాం అయినా ప్రజలను రక్షించే పరిస్థితిలో మనం లేమని గొగోయ్ విమర్శించారు. దేశవ్యాప్తంగా విమానాల రద్దుతో రోజుల తరబడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, దీనిపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ సభ ద్వారా ప్రజలకు పరిస్థితిని వివరించాలని కోరారు.

# నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం






**భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు**
**మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం**
**రాజ్యసభలోపౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు**

న్యూఢిల్లీ,డిసెంబర్8(శ్రీచక్ర) : ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్యలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# మరోమారు దావోస్‌కు చంద్రబాబు

**జనవరి 19 నుంచి 23వ పర్యటన**



అమరావతి,డిసెంబర్8 (శ్రీచక్ర) : ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. చంద్రబాబు బృందంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. ఈ మేరకు సీఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను అధికార వర్గాలు ఖరారు చేశారు. సోమవారం దావోస్ పర్యటనకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. అయితే దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను కూడా సీఎం కలిసే అవకాశాలు ఉన్నాయి. ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే ఛాన్స్ ఉంది. ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అమెరికాలోని డల్లాస్‌లో లోకేశ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

# జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు..

**వందేమాతరంపై చర్చలో మోదీ**



న్యూఢిల్లీ: (శ్రీచక్ర) వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ, జవహర్ లాల్ నెహ్రూ 'అన్యాయం' చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడితే, మాజీ ప్రధాని నెహ్రూ వందేమాతర గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అన్నారని తెలిపారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు పార్లమెంటులో జరిగిన ప్రత్యేక చర్చను మోదీ ప్రారంభించారు. వందేమాతర గీతానికి ఉన్న ఘన చరిత్ర, వలసపాలనకు వ్యతిరేకంగా వందేమాతర గీతం ప్రజల్లో రగిలించిన దేశభక్తి స్ఫూర్తిని వివరించారు.కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దేశ దురదృష్టమని ప్రధాని ఈ సందర్భంగా అన్నారు. జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారని, గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అందులో పేర్కొన్నారని, గీతాన్ని సమీక్షించాలని కోరారని వివరించారు.వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోదీ గుర్తుచేశారు. దేశభక్తులను జైళ్లలోకి నెట్టేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు.బ్రిటీష్ వారు 1905లో బెంగాల్‌ను విభజించినప్పుడు వందేమాతరం ఒక ఆయుధంలా బలంగా నిలబడి ఐక్యతా స్ఫూర్తిని రగిల్చిందని మోదీ చెప్పారు. విభజించి పాలించాలనే విధానాన్ని బ్రిటిషర్లు అవలంభించినప్పుడు బెంగాల్ మేథో శక్తి దేశానికి మార్గదర్శకం చేసిందని అన్నారు. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతర గీతానికి పునర్వైభవం రావాలని, ఇవాల్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలని, 2047 వికసిత్ భారత్ నెరవేరాలంటే వందేమాతరం స్ఫూర్తి అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోంది: కిషన్ రెడ్డి

హైదరాబాద్:(శ్రీచక్ర) దశాబ్ద కాలంగా భారత్ కు విదేశీ పెట్టుబడులు భారీగా పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పదేళ్లుగా అన్ని రంగాల్లో ఈ అభివృద్ధి కనిపిస్తోందని అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడే ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టారని, తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందని తెలియజేశారు. పదేళ్లలో ఎయిర్ పోర్టులు రెండింతలయ్యాయని, జాతీయ రహదారులు 60 శాతం ఎక్కువై లక్షా 46 వేల కి.మి. చేరుకున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెల్ ఫోన్ల ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం రెండోస్థానంలో ఉందని, అన్ని రాష్ట్రాల అభివృద్ధితోనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. కేంద్రం పాటిస్తున్న పారదర్శకత, జవాబుదారితనం వల్లే పెట్టుబడులు పెరిగాయని, గ్లోబల్ కంపెనీలకు డెస్టినేషన్ హబ్ గా భారత్ మారిందని కొనియాడారు. గత దశాబ్దకాలంగా భారత్ లో ఎన్ హెచ్ ల నిర్మాణం 70 శాతం పెరిగిందని, పదేళ్ల క్రితం 240 కి.మి. ఉన్న మెట్రో రైల్ నెట్ వర్క్ ఇప్పుడు 1013 కి.మి. పెరిగిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం

## టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి చెల్లించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, డిసెంబర్ 8 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజిఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 28 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# గోడపత్రికలను విడుదల వేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



కర్నూలు, డిసెంబర్ 8 (శ్రీచక్ర): ఈనెల 10వ తేదీన మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ లీగల్ రైట్స్ ఫౌండేషన్ నైస్ యూత్ ఫర్ కల్చరల్ ఎడ్యుకేషన్ సొసైటీ ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ,మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఉపేంద్ర బాబు, సిఐ విజయలక్ష్మి, లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఏపీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ నాగ ముని,మహిళా శిశు సంక్షేమ శాఖ కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయతదితరులు మానవ హక్కుల పై ప్రచార గోడపత్రికలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ సర్వీస్ యూనిట్ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు.

# ప్రగతికి సహకారం అభినందనీయం

## రూ.10.64 లక్షలు ఆస్తి పన్నులు వసూలు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, డిసెంబర్ 8 (శ్రీచక్ర): నగర ప్రగతికి ప్రధాన ఆదాయ వనరు అయిన ఆస్తి పన్నులను చెల్లిస్తున్న వాణిజ్య సముదాయాల యజమానుల సహకారం అభినందనీయమని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మూడు వాణిజ్య దుకాణాల నుండి వచ్చిన రూ.10,64,111/- విలువైన చెక్కులను రెవెన్యూ విభాగ సిబ్బంది కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ప్రతీ పౌరుడు సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఆర్ఐలు రాజు, భార్గవ్, సుహైద్, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో కాపు, బీసీ భవనాల నిర్మాణాల పూర్తి కి కృషి చేస్తున్నా

## కర్నూలులో ట్రాఫిక్ సమస్యల కు చర్యలు తీసుకుంటున్నాం

## పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్





కర్నూలు , డిసెంబర్ 8 (శ్రీచక్ర) :సొంత నిధులతో కాపు , బీసీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కర్నూలు పట్టణ బి - కాంప్ లో ముందుగా కాపు భవనం మరియు బీసీ భవనాల పునః నిర్మాణానికి మంత్రి టి.జి. భరత్ పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 సంవత్సరం కాలం లో ఉన్న అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం కాపు , బీసీ భవనాలు నిర్మాణానికి చర్యలు చేపట్టినదని నిధులు కేటాయించి నిర్మాణాలు బేస్ లెవెల్ స్థాయికి తీసుకొని రావటం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరం తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ పనులను అర్ధాంతరంగా ఆపివేయడం , నిధులు కేటాయించకపోవడం తో కాపు , బీసీ ల మనోభావాలు దెబ్బతిన్నవని తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో ప్రచారానికి ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో దట్టమైన చెట్లపొదలు , గుంతలతో ఉన్నదని అప్పుడే వారికి ఈ రెండు భవనాలు పూర్తి చేసే చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేయడం జరిగిందని , ఆ వాగ్దానం మేరకు ఇప్పుడు కాపు భవన నిర్మాణ నిమిత్తం ఒక కోటి 50 లక్షల రూపాయలు మరియు బి.సి. భవనానికి 2 కోట్ల రూపాయలు టీజీవి సంస్థల ద్వారా నిధులు కేటాయించి ఎనిమిది నెలల్లో కాంట్రాక్టర్ ప్రభాకర్ ద్వారా నాణ్యతతో కూడిన పనులతో పార్కింగ్ ప్రదేశం తో సహా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి టి.జి. భరత్ తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కెప్టెన్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలియజేశారు . మంత్రులుగా మేము కేంద్ర ప్రభుత్వ మంత్రులతో సమావేశాలు నిర్వహించుకుని రాష్ట్రానికి చేయవలసిన అభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్ కు ఇప్పటివరకు పదివేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొని రావడం జరిగిందని , 7వేల కోట్ల రూపాయలతో అగస్త్య కంపెనీ వస్తూ ఉన్నదని , ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రిలయన్స్ కంపెనీ ద్వారా తీసుకుని రావడం జరిగిందని , ఇంకా చాలా కంపెనీలు తీసుకుని వస్తామని మంత్రి తెలిపారు. కాపు భవనం పూర్తి అయిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ప్రారంభోత్సవం చేయిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉండడం వలన హైదరాబాద్ అన్ని విధాల గణనీయమైన అభివృద్ధి చెంది ఇప్పుడు దేశానికే తలమానికంగా ఉన్నదని తెలియజేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి స్థిరమైన ఎక్కువ కాలం ఉండే ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని , ఆ విధంగా స్థిరమైన ప్రభుత్వాలు ఉండడం వల్లనే సింగపూర్ , జపాన్ ,దుబాయి దేశాలు , గుజరాత్ వంటి రాష్ట్రాం అభివృద్ధి చెందాయని తెలుపారు. కర్నూలు పట్టణంలో రోడ్లను అభివృద్ధి చేస్తూ అవసరమైన ప్రదేశాల్లో రోడ్డు వెడల్పు చేస్తూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సేవలు గుర్తుంచుకుని, ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఎల్లప్పుడు అండగా ఉండి ఆశీస్సులు అందించాలని కోరారు. కాపు భవన పూజా కార్యక్రమం కార్యక్రమంలో కాపు /బలిజ నాయకులు నారాయణరెడ్డి , డాక్టర్ కుల్లాయప్ప , పత్తి ఓబులయ్య , లక్ష్మన్న , రవి , రామకృష్ణ , సోమశేఖర్ , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చింతామోహన్ , ఆర్కిటెక్ట్ రఘునాథ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు. బీసీ భవన పూజా కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీధర్ , నక్కమిట్టల శ్రీనివాసులు , రాంబాబు , రామకృష్ణ , బీసన్న మొదలగువారు మరియు ఈ రెండు పూజా కార్యక్రమాలకు బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన , బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ మొదలగు అధికారులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

## పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకు ఆయా శాఖల అధికారులు తక్షణం స్పందించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి





కర్నూలు, డిసెంబర్ 08 (శ్రీచక్ర): పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవన్స్ రిడ్రెసల్ సిస్టం ) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు నోడల్ అధికారులను నియమించడం జరుగుతోందన్నారు. ప్రీ-ఆడిటింగ్ బృందాల ద్వారా అర్జీల పరిష్కారం లో నాణ్యతను పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూసి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంప్రాపర్ రెడ్రసెల్ ఉండకూడదని, ప్రజలు సంతృప్తి చెందే విధంగా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారుతో సంబంధిత అధికారి నేరుగా మాట్లాడి, స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన అర్జీలు అత్యధికంగా వస్తున్నందున, ఈ శాఖలు వేగవంతంగా స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు అర్జీలకు సంబంధించి ఎండార్స్‌మెంట్ సక్రమంగా ఇవ్వడం లేదని, స్పష్టంగా, త్వరితగతిన ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ వార్తాపత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలపై సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి నివేదికను పంపించాలని ఆదేశించారు. వీధి కుక్కలు, పందుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్న క్యాంటీన్లను ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేసి, తనిఖీల ఫోటోలను అధికారుల గ్రూప్ లో అప్లోడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 450 మంది పాఠశాలలకు గైర్ హాజరు అయినట్లు గుర్తించామని, వారిని తిరిగి పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఇఓ, ఆర్డీవో లను ఆదేశించారు. ఆ విద్యార్థుల కుటుంబాలు వలసలకు వెళ్లినట్లయితే,తలిదండ్రులతో మాట్లాడి, వారిని తిరిగి రప్పించి, సీజనల్ హాస్టళ్లలో విద్యార్థులను చేర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రత్యేక విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. డ్రాపౌట్ అయినా ప్రతి విద్యార్థి కూడా పాఠశాలకు తిరిగి చేరే వరకు అధికారులు ఫాలోఅప్ చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు కీలకమైన దశ అని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి పదవ తరగతి పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తరగతి గదికి చేరాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, డిసెంబర్ 8 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1) సర్వ శిక్ష అభియాన్ లో ప్రభుత్వ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి రూ. 1 లక్ష తీసుకొని గూడూరు కు చెందిన సుధాకర్ ఫేక్ ఆర్డర్ కాపీ ఇచ్చి 2 నెలలు పని చేయించుకుని మోసం చేశాడని కర్నూలు, శ్రీరామ నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు. 2) ఇద్దరు కుమారులు ఉన్నారు . నాకు అన్నం పెట్టకుండా ఇంటి నుంచి గెంటేశారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి నాకు అన్నం పెట్టే విధంగా చూడాలని , న్యాయం చేయాలని గూడూరు కు చెందిన అంజనమ్మ ఫిర్యాదు చేశారు. 3) కర్నూలు ఆర్మీ ఎన్సీసీ క్యాంటీన్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని కర్నూల్ కు చెందిన కాశీం వలి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన భారతి ఫిర్యాదు చేశారు.4) కర్నూల్ , వెంకాయ పల్లె దగ్గర ఉన్న 1 ఎకర 40 సెంట్ల మా భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూల్, మిలటరీ కాలనీ కి చంద్రమ్మ ఫిర్యాదు చేశారు. 5) కర్నూలుకు చెందిన బొజుగు కిషోర్ రూ. 11 లక్షల 10 వేలు తీసుకొని హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని, ఫేక్ లెటర్ ఇప్పించి మోసం చేశాడని హైదరాబాద్ కు చెందిన దీప ఫిర్యాదు చేశారు. 6) పవన్ రెసిడెన్సి ఓనర్స్ వాట్సప్ గ్రూప్ లో నన్ను అవమానిస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూల్ కు చెందిన జ్ఞానేశ్వర గుప్తా ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్‌పీరా,సిఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం, శ్రీధర్ లు పాల్గొన్నారు.

# 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి



కర్నూలు లీగల్, డిసెంబర్ 8( శ్రీ చక్ర ): ఈ నెల 13వ తేదీన జిల్లాలోని అన్ని కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. సోమవారం జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో మున్సిపల్, సచివాలయం అధికారులతో జాతీయ లోక్ అదాలత్ పై న్యాయమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టులలో ఉన్న సివిల్ కేసులు, భూ సేకరణ కేసులు, టాక్స్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించి విజయవంతం చేయాలని కోరారు. ప్రతి రోజు ఉమ్మడి కర్నూలు, నంద్యాలలో కోర్టుల్లో ప్రీ -లోక్ అదాలత్ సిట్టింగ్స్ జరుగుచున్నాయని తెలిపారు. కక్షి దారులు తమ కేసులను ఈ ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్ లో రాజీపూర్వకంగా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# బాలికలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**
**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ**




కర్నూలు, డిసెంబర్ 08 (శ్రీచక్ర): బాలికలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ విద్యార్థినులను ప్రోత్సహించారు. సోమవారం కర్నూలు పర్యటనలో భాగంగా, నగరంలోని ప్రభుత్వ వెనకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతిగృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బాలికలు ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొనే గుణం పెంపొందించుకోవాలని, చదువే మీ ఆయుధం? మీ భవిష్యత్తును మలుపు తిప్పేది మీ కృషి, ఆత్మవిశ్వాసం మాత్రమే అని విద్యార్థినులను ఉద్దేశించి పేర్కొన్నారు..తల్లిదండ్రులు తమ పిల్లలపై ఉంచుకున్న ఆశలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులదే అని, క్రమశిక్షణతో చదువులో రాణించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వసతి, ఆహారం, పాఠ్య పుస్తకాలు తదితర సౌకర్యాలు బాలికల విద్యాభివృద్ధికి గొప్ప తోడ్పాటు అందిస్తున్నాయని, ఇవన్నీ సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు జీవనాభివృద్ధిని అడ్డుకుంటాయి అని, విద్యార్థులు అవగాహన పెంచుకొని ఇలాంటి సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ లో ట్రాఫిక్ సమస్య ఇంతేనా....?



కోట డిసెంబర్ 8 (శ్రీ చక్ర): కోట మండలం విద్యానగర్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ట్రాఫిక్ సమస్య అత్యధికంగా ఉండడం జరుగుతుంది. ఉదయం 8 నుండి 9 గంటల సమయంలో పాఠశాలలకు,కళాశాలలకు,పలు ఉద్యోగాల నిమిత్తం వెళ్లే విద్యార్థులు,ఉద్యోగస్తులు ప్రయాణం చేసే అవకాశాలు ఉండడంతో విద్యానగర్ సెంటర్లో వాహనాలు రద్దీగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని పలువురు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం టిప్పర్ లు అడ్డుగా రావడంతో మిగిలిన వాహనాల రాకపోకలు కొనసాగిం చడానికి పెద్దపెద్ద వాహనాలు అంతరాయంగా తయారవుతున్నాయి. ట్రాఫిక్ సమస్యకు నిదర్శనం సోమవారం ఉదయం చాలా దూరం వరకు వాహనాలు నిలబడి ఉన్నాయి. రోజురోజుకు ప్రతినిత్యం విద్యానగర్ సెంటర్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అంతేకాకుండా ఉదయం బజార్లో పలు దుకాణాలకు సరుకులను రవాణా చేసే లారీ అడ్డు గా ఉండడం కూడా ఒక ప్రధానమైన కారణం అని చెప్తున్నారు. అంతేకాకుండా రమేష్ బేకరీ ప్రక్కన,అక్కడక్కడా కూరగాయలు షాపులు పక్కన, అంతేకాకుండా గాంధీ బొమ్మ సమిపంలో పలుచోట్ల ఆటోలు ఉంచడం వలన కూడా ట్రాఫిక్ సమస్యగా మారడానికి ఓ కారణం అని చెప్పవచ్చు. మరి కొంతమంది కార్లు ను అడ్డంగా రోడ్డు మీద నిలిపి వారి వారి నిత్య అవసరాలను కొనసాగిస్తున్నారు. దీనితో కూడా ట్రాఫిక్ సమస్య రద్దీ ఏర్పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణికుల రాకపోక లకు అంతరాయం లేకుండా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## టీచ్ టూల్ ట్రైనింగ్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరం



కోట డిసెంబర్ 8 శ్రీ చక్ర) : ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న సర్వ శిక్ష అభియాన్ కార్యక్రమం కింద ఉపాధ్యాయులందరికీ టీచ్ టు ట్రైనింగ్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఈఓ దారా. మస్తానయ్య తెలిపారు. ఈ సందర్భంగా కోట పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్ ఈ ఓ దారా. మస్తానయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఏ విధంగా అయితే మన మూల్యాంకనం చేస్తామో ,అదేవిధంగా టీచ్ టూల్ అనేది ఉపాధ్యాయుల బోధన విద్యార్థులకు సక్రమంగా అందుతుందా లేదా అని తెలుసుకోవడం కోసం టీచ్ టూల్ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. వీటిని ఉపాధ్యాయులు అందరూ కూడా పాఠశాల తరగతి గదిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులందరూ బోధనా సామర్థ్యాన్ని మెరుగుపరుచుకొనుటకు టీచ్ టూల్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట వాకాడు చిట్టమూరు మండలంలోని 58 మంది అడ్వైజర్లకు మాస్టర్ ట్రైనర్స్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏఎమ్ఓ చంద్రశేఖర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, జీవి జడ్పీఎస్ ప్రధానోపాధ్యాయులు సుమన, జగదీష్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, సీఎంఆర్టీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సీఎంఆర్టీ లు పాల్గొన్నారు.

## కోటపాటి వెంకటేశ్వర్లు ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం డిసెంబర్ 8. శ్రీ చక్రహైదరాబాద్ మధీనాగూడ లోని శ్రీకర్ హాస్పిటల్ నందు కొనకనమిట్ల మండల వై. యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి గారి తండ్రి కోటపాటి వెంకటేశ్వర్లు గారు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు మరియు వారి తనయుడు అన్నా కృష్ణచైతన్య గారు వెంకటేశ్వర్లు గారిని పరామర్శించి డాక్టర్ లకు మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.



# వైసిపి నాయకులు విమర్శలు మాని అభివృద్ధి కి కిసహకరించండి

**పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొగల్ జావిద్ హుస్సేన్ హితవ్**



మార్కాపురం డిసెంబర్ 8 శ్రీ చక్రమార్కాపురం పనీ పాట లేని కొంతమంది వైసిపి నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం. పైదుష్ప్రచారా లు. మాని .అభివృద్ధి. కిసహకరించాలి: మార్కాపురంపట్టణతెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ కొంతమంది వైసీపీ నాయకులు అదేపనిగా పనిగట్టుకునితెలుగుదేశం పార్టీపై, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం పై ఎంత దుష్ప్రచారం చేసినా కూడా. ప్రజలు. వారిని నమ్మేపరిస్థితిలో లేరు. వారి చేతకానితనాన్ని దాపెట్టడానికి కోటి సంతకాల పేరుతో ప్రజల్లోకి అబద్ధపు ప్రచారాలను తీసుకెళ్తున్నారు. వైసిపి నాయకులకి త్వరలోనే మార్కాపురం ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది. కొంతమంది వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ మీద ప్రజల్లో ఆదరణ తగ్గుతుంది , వైసీపీ పార్టీ మీద ప్రజల్లోఆదరణ పెరుగుతోందని ప్రచారాలు చేస్తున్నారు. వారికి నేను ప్రశ్నిస్తున్నాను మీ వైసీపీ ప్రభుత్వం ఏమి సాధించిందని, ఏమి అభివృద్ధి చేసిందని ప్రజల్లో మీ పార్టీకి ఆదరణపెరుగుతుంది మార్కాపురాన్ని జిల్లా చేయలేకపోయారనా? మీరు వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారనా మార్కాపురం షాదిఖానాపూర్తిచేయలేకపోయారనా? ఇలా చెప్పుకుంటూ పోవాలంటే ఇంకా చాలానే ఉన్నాయి. మీ ప్రభుత్వానికి నిజంగా అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉండి ఉంటే మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఈ పనులన్నీ పూర్తి చేసేవారు. మీ ప్రభుత్వ హయాంలో షాది ఖానాను పూర్తి చేయాలని ఉద్దేశం ఉండి ఉంటే ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు షాది ఖానాను మొదలు పెట్టకుండా ఎన్నికలకు ముందే పూర్తి చేసి ఉండేవారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు షాది ఖానా పనులను మొదలుపెట్టి మార్కాపురం ముస్లింలను పిచ్చివాళ్లను చేసి ఓట్లు వేయించుకోవాలని చూశారు. కానీ మీకు ప్రజలు సరైన సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విజన్ ఉన్న నాయకులు. మా ముఖ్యమంత్రి గారికి రాష్ట్ర అభివృద్ధి మీద చిత్తశుద్ధి ఉంది కాబట్టే అధికారంలో వచ్చిన ఒకటిన్నర సంవత్సరం లోపలే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించారు. అది ప్రజలందరికీ తెలుసు. ఇలాంటి విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో మా మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి గారు ఈరోజు మార్కాపురం కేంద్రంగా జిల్లా సాధించి చూపించారు. రేపు వెలుగొండ ప్రాజెక్టు కూడా సాధించి చూపించబోతున్నారు, ఇదేవిధంగా త్వరలోనే మార్కాపురం షాదీ ఖానా ను కూడా పూర్తి చేసి చూపిస్తారని తెలియజేస్తున్నాను. ప్రజలలో ఆదరణ మా ఎన్డీఏ ప్రభుత్వానికి మరియు మా ఎన్డీఏ కూటమి నాయకులకు ఉంది కానీ మీ పార్టీకి కాదు, మీ నాయకులకు కాదు. ఈరోజు మా ఎన్డీఏప్రభుత్వం మీద మా ఎన్డీఏ నాయకుల మీద ఆదరణ ఉంది కాబట్టే ప్రతి వీధిలో ప్రతి వార్డులో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,మా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గారికి మరియు ఇతర ఎన్డీఏ నాయకులకు ఆదరణాభిమానాలతో ప్రజలు పాలాభిషేకాలు చేస్తున్నారు. మీ కోటి సంతకాలు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మార్కాపురం జిల్లా అవ్వాలని మరియు వెలుగొండ ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలని చేయించుకొని ఉంటే బాగుంటుంది. కానీ మీ కోటి సంతకాలు ఈరోజు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే రకంగా ఉన్నాయి. మీరు ఇలా కోటి సంతకాలు చేయించుకున్నా, రాష్ట్ర అభివృద్ధిని ఆటంకంకలిగించడానికి కోటి ప్రయత్నాలు చేసినా మా తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి అనేది ఆగదు అనేది రాసి పెట్టుకోండి. కొంతమంది వైసీపీ నాయకులకు చివరగా చెప్పేది ఏంటంటే మీరు నీచమైన రాజకీయాలు ,మా ప్రభుత్వం మీద చేసే నీచమైన దుష్ప్రచారాలు ఆపి మన ప్రాంత అభివృద్ధికి సహకరించండి అని మార్కాపురం పట్టణ తెలుగుదేశం మైనార్టీ సెల్ అధ్యక్షుడు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ అన్నారు

## డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



మార్కాపురం డిసెంబర్ 8 శ్రీ చక్రమార్కాపురం జిల్లా మైనారిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టి న డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని ఘనంగా సన్మాన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు ప్రజా సంఘాలనాయకులు. మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ గ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జిల్లా మైనారిటీ చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని వారి నివాసం వారిని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు మరిన్ని అత్యుత్తమ పదవులు అధిరోహించాలని ఇమ్రాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మీ నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం వస్తుందని మేము ఆశిస్తున్నాను మరియు మైనారిటీల హక్కుల కోసం మీరు అండగా నిలుస్తారని మేము ఆశిస్తున్నాము. మీరు గతంలో మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఉత్తమంగా నిర్వహించడం వల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త సైదా మరియు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి నదీమ్ జావేద్ గమీకు మీకు జిల్లా మైనారిటీ చైర్మన్గా ప్రకటించడం మరియు ఏఐసీసీ వైఎస్ షర్మిల రెడ్డి చేతులమీదుగా మీరు బాధ్యతలు చేపట్టడం మా అందరిని ప్రశంసింప చేసింది. రానున్న రోజుల్లో మీరు ఇలాంటి అనేక ఉత్తమ పదవులు అలంకరించాలని మేము కోరుకుంటున్నాం. డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని సామాన్యులకు న్యాయం చేయడమే మా పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి కి, రాష్ట్ర మైనార్టీ చైర్మన్ షాలీదాదా గాంధీ కి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు

# మార్కాపురం జిల్లాపై విద్యావంతులు మరియు మేధావుల సమావేశం




మార్కాపురం డిసెంబర్ 8 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని క ప్రెస్ క్లబ్ లో విద్యావంతులు మరియు మేధావుల వేదికలో కూటమి ప్రభుత్వం మార్కాపురం జిల్లాగా దర్శిని కలవకుండా మార్కాపురం జిల్లా కేంద్రంగా గిద్దలూరు కనిగిరి ఎర్రగొండపాలెం జిల్లాగా ప్రకటించటం చాలా బాధాకరమని మార్కాపురంగిద్దలూరుఎర్రగొండపాలెం పరిసర ప్రాంతాలలో అటవీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని మార్కాపురం ఆర్థిక వనరులు లేవని అదే దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురంలో కలిపి నట్లయితే దొనకొండ లో 56 000 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశ్రమల గాను ఉపయోగించ గలిగితే ఆర్థిక వనరులు అందుతాయని దర్శి నియోజకవర్గ నుంచి వ్యవసాయానికి కూలి పనులకు మార్కాపురం వలస వస్తున్నందున దర్శి నియోజకవర్గాన్ని దొనకొండ కురిచేడు తో పాటు దర్శిని మార్కాపురంలో కలపవలసింది గా సంతకాల సేకరణ చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఓరుగంటి

## జిల్లా వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూట్ కౌన్సిల్ మెంబర్ వెన్న హనుమారెడ్డి

మార్కాపురం,డిసెంబర్ 8 శ్రీ చక్రమార్కాపురం జిల్లా వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో జిల్లాముఖ్యనాయకులతో విస్తృతసమావేశం నిర్వహిం చారు. జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డితో కలసి వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి పాల్గొన్నారు..



## మీకోసంలో మూడు అర్జీలు:ఆర్డీవో అఖిల



రామచంద్రపురం,డిసెంబర్8(శ్రీచక్ర)రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలోనిర్వహించిన మీకోసం కార్యక్రమం లో మూడు అర్జీలు వచ్చి నట్లు ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈమేరకుసోమవారంఆమెఒకప్రకటనలోఈవిషయాన్ని తెలియజేసారు. ఈసందర్భంగా అంగర గ్రామంలో చెరువు ఆక్రమణ తొలగించుట గురించుట గురించి ఒకటి,రామచంద్రపురం నందు మ్యుటేషన్ కొరకు మరోకటి ,ద్రాక్షారామం గ్రామములో భూమి ఆక్రమణ తొలగించుట గురించి ఇంకో ఒకటి దరఖాస్తులు స్వీకరించామని పేర్కొన్నారు.

# బిజెపి నేత సతీష్ రావు కు ఎమ్మెల్సీ సోము వీర్రాజు పరామర్శ





రామచంద్రపురం,డిసెంబర్ 8 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు తల్లి ద్రాక్షారామ నాటక కళా పరిషత్ పూర్వపు అధ్యక్షుడు దివంగత నాగిరెడ్డి సత్యనారాయణ బార్య నాగమణి పరమపదించిన సందర్భంగా బిజెపి నాయకులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు హసన్ బాద గ్రామంలో సర్పంచ్ సతీష్ రావును వారి స్వగృహంలో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వీరితో పాటు రామచంద్రపురం వైస్ ఏం.పి.పి నరాల రాజ్యలక్ష్మి,ద్రాక్షారామ సర్పంచ్ అరుణ, అన్నాయిపేట సర్పంచ్ పెద్దిరెడ్డి రామకృష్ణ,ఉప సర్పంచ్ చల్లా బుజ్జి, ద్రాక్షారామ పి.ఏ.సి.ఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ ముప్పనపల్లి గణేష్,సభ్యులు,పెమ్మిరెడ్డి మురళీ, రిపోర్టర్ గణేష్,రామచంద్రపురం మండలం బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ,రామచంద్రపురం బిజెపి పట్టణ అధ్యక్షుడు దునే శ్రీను,యువ మోర్చ నాయకులు కళ్యాణ్,తోలేటి సూర్య, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు,రామచంద్రపురం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి,బిజెపి తూర్పుగోదావరి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్,ఇంధన సత్యనారాయణ తదితర బిజెఎార్డు సభ్యులు,గ్రామస్థులు తదితరులు పరామర్శించారు

# కోటి సంతకాలు పూర్తి అయ్యాయా..

విజయవాడ, డిసెంబర్ 8, జగన్మోహన్ రెడ్డి దేనిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తాను బెంగళూరులో ఉంటాను మీరు పోరాటం చేయండి అన్నట్టు ఉంది ఆయన పరిస్థితి. కూటమి ప్రభుత్వంపై పిలుపునిచ్చిన ఒక్క ఆందోళన కార్యక్రమంలో సైతం జగన్మోహన్ రెడ్డి కనిపించలేదు. ఆయన ఎప్పుడూ ప్రెస్ మీట్లకు పరిమితం అవుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి 175 నియోజకవర్గాల నేతలతో టచ్ లోకి వస్తున్నారు. వారికి ఆదేశాలు ఇచ్చి ఏవేవో కార్యక్రమాలను చేయిస్తున్నారు. వాటినే గ్రాండ్ సక్సెస్ అని చెప్పి ప్రకటనలు ఇస్తున్నారు. అనుకూల మీడియాలో చెప్పిస్తున్నారు. అయితే తాజాగా కోటి సంతకాల కార్యక్రమం పూర్తయిందని.. ఆ కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్కు నివేదిస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అయితే ఈ కోటి సంతకాలపై రకరకాల ప్రచారం సాగుతోంది.ఐదు కోట్ల మంది జనాభా ఉన్నారు. కోటి సంతకాలు అంటే ప్రతి ఐదుగురిలో ఒకరు విధిగా సంతకం చేయాలి. ఇప్పుడు కోటి సంతకాలు పూర్తయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చెబుతోంది. అయితే ఈ సంతకాలు ఎలా చేశారు అన్నది ఇప్పుడు ప్రశ్న. పైగా దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తల అంతంత మాత్రమే. చాలామంది నేతలు నియోజకవర్గాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ అందుబాటులో రావడం లేదు. అటువంటి చోట్ల ప్రజలు సంతకాలు చేశారా? ఏదో యాంకర్ శ్యామల లాంటి వారు హైదరాబాదులో శిబిరాలు నిర్వహించి సంతకాలను సేకరించారు. పోనీ ఆమెలా ఏపీలో ఏ నియోజకవర్గంలో అటువంటి ప్రయత్నం జరిగింది? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది కూడా.జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాలు అనేసరికి అనేక రకాల సందేహాలు వచ్చాయి. అయితే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసిందని ఈ సంతకాలు అని చెప్పుకొచ్చారు. కానీ గతంలో ఆయన తుఫాన్లు సంభవించిన సమయంలో సైతం కోటి రూపాయల విరాళం ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఆ డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఖర్చుపెట్టిన దాఖలాలు కూడా లేవు. ఎవరైనా ముఖ్యమంత్రి సహాయనిధికి సాయం అందిస్తారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తానే సొంతంగా ఖర్చు పెడతానని చెప్పి కొంచెం కొంచెం తిట్లు పంపించి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు అదే మాదిరిగా కోటి సంతకాల సేకరణ ఉంటుందని సెటైర్లు పడుతున్నాయి. ఏదైనా పార్టీ కార్యక్రమం చేసినప్పుడు సీరియస్గా చేయాలి తప్ప.. ఇలా చేస్తే మాత్రం వికటించే పరిస్థితిలే అధికం. ఆ అంశంపై ఉన్న సీరియస్ నెస్ తగ్గుతుంది.

# భారత్ ఫ్యూచర్ సిటీలో ఏఐ యూనివర్సిటీ: మంత్రి శ్రీధర్ బాబు

భవిష్యత్తు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభమైంది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సమ్మిట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కర్నాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్, అక్కినేని నాగార్జున, పలువురు మంత్రులు, దేశవిదేశీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. వీడియో స్ట్రీమింగ్ సేవలు వార్తాపత్రిక యాక్సెస్ అంతర్జాతీయ వార్తల సేవ ప్రాంతీయ వార్తల కవరేజ్ ఈ సందర్భంగా పూర్తి చేసుకుంది. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వైపు దూసుకుపోతుంది. ఉత్పత్తి, ఇంధన, నిర్మాణ రంగాల్లో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాం.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు, శారీరక దారుఢ్యం.

## విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేసిన మంత్రి సుభాష్





రామచంద్రపురం, డిసెంబర్ 8( శ్రీచక్ర)క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు , ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత పాఠశాల , ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసనశెట్టి సుభాష్ చేతుల మీదుగా రూ. 66 వేల విలువైన క్రీడా పరికరాలు అందజేశారు. కాకినాడ రోటరీ క్లబ్ చైర్మన్ తడాల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి), మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఈ క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. కూటమి ప్రభుత్వం చదువుతోపాటు , క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తడాల బుజ్జి, ఎంఈఓ వీర్రెడ్డి , రోటరీ క్లబ్ సభ్యులు బ్లూ స్టార్ రాజా, ముమ్మిడి సత్యనారాయణ, అంకూరి సురానా, డాక్టర్ రేణుక, ఉడుముడి సర్పంచ్ కోటిపల్లి సుబ్బారావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, శివాలయం టెంపుల్ చైర్మన్ గణేష్ శర్మ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, టేకుమూడి సత్యనారాయణ , అన్నయ్య పేట గ్రామ టిడిపి అధ్యక్షుడు మంగా కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుతదితరులు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషికోలంకలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి సుభాష్ శ్రీకారం





కాజులూరు , డిసెంబర్ 8 (శ్రీచక్ర) దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం కోలంక గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి సుభాష్ శ్రీకారం చుట్టారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యం కోసం ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన 5 ట్రాక్టర్లు, ట్రక్కులు మంత్రి స్వయంగా ప్రారంభించి ఆయా పంచాయతీలకు అందజేశారు. మండలంలోని కోలంక, శీల, మంజేరు, కుయ్యేరు, దుగ్గదూరు గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు అందజేశారు. రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు. నియోజకవర్గానికి మరిన్ని నిధులు త్వరలో మంజూరు కానున్నాయని పేర్కొన్నారు.రూ. 85 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కోలంక గ్రామంలో ఆర్ అండ్ బి పరిధిలో ద్రాక్షారామం -యానాం రోడ్డు రూ. 85 లక్షల అంచనాతో నిర్మించనున్న సీసీ, బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో రూ. 8 లక్షలతో నూతనంగా నిర్మించిన త్రాగునీరు పైపులైను, పంపు హౌస్, అలాగే రూ. 2. 80 లక్షలుతో ఏర్పాటుచేసిన త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో లు చక్రపాణి, ఎం సత్యనారాయణమూర్తి,కాజులూరు జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ,మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి,సర్పంచ్ గుబ్బల మౌనిక నాగరాజు,కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, వినకోటి కిరణ్, జనా వరప్రసాద్, కొల్లు రాంబాబు, పాలిక సూరిబాబు, మేడిశెట్టి శంకర కృష్ణ,దూడల రామగంగాధరరావు,బొండా ఫణీశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పద్మ రూప, ఆర్ అండ్ బి ఏ ఈ ప్రసన్న, ఎలక్ట్రికల్ ఏఈ వీర్రెడ్డి, డీసీలు విజయ గోపాల్ బాబు, లాకాని కృష్ణ చైతన్య,తదితరులు పాల్గొన్నారు

# ఆన్ లైన్ లో పందెం కోళ్లు...

ఏలూరు, డిసెంబర్ 8, సంక్రాంతి అనగానే తెలుగు వారికి గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు గుర్తుకువస్తాయి. భీమవరం పరిసరాల్లో పందేలకు ఉండే డిమాండ్కు తగ్గట్టే పుంజుల విషయంలో శ్రద్ధ పెడతారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నాటుకోళ్ల పెంపక సెంటర్లు 200లకు పైగా ఉన్నాయి.సంక్రాంతి సీజన్లో వీటి విక్రయాల ద్వారా రూ.15 కోట్ల పైనే వ్యాపారం జరుగుతుంది. గతంలో కోడిపుంజులు కొనాలంటే వాటిని పెంచేవారి వద్దకు వెళ్లి కొనేవారు. ఇప్పుడు ఆన్లైన్లోనూ వాటిని అమ్ముతున్నారు.పందెం కోళ్లకు శిక్షణను ఇవ్వడంతో పాటు మేత, మందులకు ఒక్కో పుంజుకు రూ.20,000-రూ.25,000 వరకు ఖర్చుచేస్తారు. ఒక్కో పుంజు రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో ధర పలుకుతుంది.ఫేస్బుక్తో పాటు ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ను వాడుకుంటూ భీమవరం, తాడేపల్లిగూడెం, కోనసీమ వంటి ప్రాంతాల్లోని కొందరు వీటిని అమ్ముతున్నారు. ఆ కోళ్లను సంబంధించిన వివరాలు



అన్నీ చెబుతున్నారు. కోళ్లను ఇస్తున్న శిక్షణ, ఆహారం వంటి వివరాలపై రీల్స్ చేసి పెడుతున్నారు. అంతేకాదు, ఈ-కామర్స్ వెబ్సైట్లలోనూ పందెం కోళ్లు దర్శనమిస్తున్నాయి.సంక్రాంతి సంబరాలు మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్నాయి. వందల కోట్లలో జరిగే పందేలు కావడంతో పందెం కోళ్లు మామూలుగా ఉండవు. బాడీ బిల్డింగ్ లేదా కుస్తీ పోటీల్లో దిగేటప్పుడు ఎలా తర్ఫీదు పొందుతారో అచ్చం అలానే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు. పందేలు వందల కోట్లలో ఉంటే పందెం కోళ్లు ఎంత ధర పలుకుతుంటాయో తెలుసా..గోదావరి జిల్లాల్లో పందెం కోళ్ల పెంపకం కూడా ఓ వ్యాపారం మరి.సంక్రాంతి వచ్చిందంటే పిండి వంటలు, అతిథి మర్యాదలే కాదు.. కోస్తా జిల్లాల్లో మరీ ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో కోడి పందేలు పెద్దఎత్తున ఉంటాయి. కోడి పందేల కోసం ప్రత్యేకంగా స్టేడియంలు నిర్మిస్తారు. ఎల్సిడీ స్క్రీన్లపై కోడి పందేలను చూపిస్తారు. ఫ్లడ్ లైట్ వెలుతురులో రాత్రులు కూడా యధావిధిగా కొనసాగుతాయి. పోలీసులు అనుమతిచ్చినా ఇవ్వకున్నా కోడి పందేలు ఆగవు.కోడి పందేలకు సిద్ధమయ్యే కోళ్ల ధర కనీసం 20 వేల నుంచి ప్రారంభమై 2 లక్షల వరకూ ఉంటుంది. ఇది కేవలం కోడి పుంజు ఖరీదు మాత్రమే. పందెం కోళ్లలో చాలా రకాలుంటాయి. కాకి, సేతు, పర్ల, కొక్కిరాయి, డేగ, నెమలి, కౌజు, పూర, నల్లబొర ఇంకా ఇతర రకాలున్నాయి. జాతిని బట్టి రంగును బట్టి ధర ఉంటుంది. సంక్రాంతి 6-8 నెలల ముందు నుంచే వీటికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. తిండికే చాలా ఖర్చు పెడుతుంటారు. బాదం పప్పు, పిస్తా, అంజీర్, తేనె, మటన్ కీమా, విటమిన్ ట్యాబ్లెట్స్ ఇలా మెనూ పెద్దదే ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ మూడు పూటలా పెడతారు. స్నానం గోరు వెచ్చని నీటితో చేయిస్తారు. చిన్న చిన్న కొలనులు ఏర్పాటు చేసి ఈత కొట్టిస్తూ ట్రైనింగ్ ఇస్తారు. ఆయుర్వేద వనమూలికలతో తయారైన ఆయిల్తో కోళ్లకు మసాజ్ చేస్తారు. కోళ్లు యాక్టివ్గా ఉండేందుకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందంటారు. కేవలం రెండు ఉభయ గోదావరి జిల్లాల్లోనే సంక్రాంతికి 300-500 బరులు సిద్ధమౌతాయి. రాజమండ్రి, కాకినాడ, రాజానగరం, కాత్రేనికోన, అమలాపురం, రాజోలు, రావులపాలెం, సఖినేటిపల్లి, అంబాజీపేట, కొత్తపేట, మలికిపురం, నర్సాపురం, భీమవరం, పాలకొల్లు, వీరవాసరం, తణుకు, ఏలూరు, భీమడోలు ఇలా అన్ని ప్రాంతాల్లో భారీగా కోడి పందేలు కోట్ల రూపాయల టర్నోవర్తో జరుగుతుంటాయి. బరిని బట్టి 1 లక్ష నుంచి 25 లక్షల వరకూ ఒక్కొక్క కోడి పందెం జరుగుతుంది.

# భోగాపురం అలా... విజయవాడ ఇలా

విజయవాడ, డిసెంబర్ 8,భోగాపురం గ్రీన్ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 జూన్కు మొదటి దశ పూర్తి చేసి విమానాలు రన్వేలో ల్యాండ్ చేసేందుకు సిద్ధమవుతుంటే, కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మాణం మాత్రం ఏళ్లకేళ్లు సాగుతోంది. ఐదున్నరేళ్ల క్రితం రూ.470 కోట్ల బడ్జెట్తో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం పనులు మొదలయ్యాయి. 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ 68 నెలలు దాటినా ముగిసే పరిస్థితిలో లేదు. భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రాజెక్ట్ ను ఉఓఖీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.4,590 కోట్లతో వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతానికిపై పనులు పూర్తి అయ్యాయి. వచ్చే నెలలో విమానాల ట్రయల్ రన్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2,800 ఎకరాల్లో 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం, అంతర్జాతీయ సర్వీసులు, కార్గో హబ్గా మారేందుకు సిద్ధమవుతున్న ఈ ప్రాజెక్ట్, ఉత్తరాంధ్ర కు మైలురాయిగా మారనుంది. గన్నవరం విమానాశ్రయం టెర్మినల్ మాత్రం ఆలస్యంగా జరుగుతోంది. 2019లో మొదలైన టెర్మినల్ నిర్మాణం, లోపలి సిమెంట్ స్ట్రక్చర్ పూర్తయినా, వెలుపలి స్టీల్ ఫ్రేములు, గ్లాస్ ఫాసాడ్ పనులు మాత్రం సాగుతున్నాయి. తాజా అంచనాల ప్రకారం, మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. అంటే 2025 జూన్ లక్ష్యం కూడా దాటిపోతుంది. ఈ జాప్యం వల్ల రన్వే విస్తరణ చేసినా నిరుపయోగంగా పడిపోయింది. దిల్లీ, ముంబైకి మాత్రమే బోయింగ్ సర్వీసులు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ఫ్లైట్లు, పెద్ద ఎయిర్లైన్స్ సర్వీసులు ఆలస్యమవుతున్నాయి. విజయవాడ?హైదరాబాద్ రూట్లో ట్రాఫిక్ పెరిగినా దానికి తగ్గట్లుగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కేంద్ర ఏవియేషన్ మంత్రి కి రామ్మోహన్నాయుడు స్వయంగా రెండుసార్లు విజయవాడకు వచ్చి పరిశీలించారు. పనులు ఆలస్యంగా చేస్తున్న కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఏడాదిన్నరలో కొత్త గడువులు పెట్టారు, 2025 జూన్ డెడ్లైన్లు జారీ చేశారు. కానీ పనులు మాత్రం ఊపందుకోవడం లేదు. నిర్లక్ష్యం ఎందుకన్న విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

# సాగర తీరంలో రియల్ బూమ్

విశాఖపట్టణం, డిసెంబర్ 8, సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. దీంతో విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. అయితే నిర్మాణ రంగాన్ని సిబ్బంది కొరత వేధిస్తోందని బిల్డర్లు చెప్తున్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన సిబ్బంది సరైనంతగా లేకపోవటంతో అమల్లో జాప్యం జరుగుతోందని చెప్తున్నారు. దీంతో ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడిస్తు?న్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించింది. సాగర తీరం విశాఖను ఏపీ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తరలి వస్తున్నాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నం సహా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. దీనికి తగినట్లుగానే నిర్మాణ రంగం కూడా పుంజుకుంది. అయితే విశాఖలో నిర్మాణ రంగాన్ని ఓ సమస్య ఇబ్బంది పెడుతోందని నిర్మాణ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి, అయితే నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా విశాఖపట్నం నగర వృద్ధి మందగిస్తోందని బిల్డర్లు అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్-సిటీ అప్గ్రేడ్లు, విమానాశ్రయ విస్తరణ, గృహనిర్మాణ ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా వీటి అమలు ఆలస్యం అవుతోందని అంటున్నారు. ఫలితంగా ఖర్చులను పెంచుతోందని కాంట్రాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞులైన మేసన్లు, ఎలక్ట్రీషియన్లు, ఫినిషింగ్ కార్మికులు దొరకడం లేదని చెప్తున్నారు. దీంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని.. ఫలితంగా ఖర్చులు పెరగడమే కాకుండా, చిన్న, మధ్య తరహా సంస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని చెప్తున్నారు.మరోవైపు విశాఖపట్నం నగరంలో మరిన్ని పనులు చేపట్టడానికి బిల్డర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత వేధిస్తోందని క్రెడాయ్ అధికారులు చెప్తున్నారు. విశాఖపట్నం దాని మౌలిక సదుపాయాల లక్ష్యాలను చేరుకోవాలంటే బలమైన, నమ్మదగిన శ్రామిక శక్తి అవసరమని వెల్లడిస్తు?న్నారు. సిబ్బందిలో పనితనాన్ని మెరుగుపరచడానికి , బిల్డర్లలో విశ్వాసాన్ని పెంపొందించడానికి క్రెడాయ్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు.మరోవైపు నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత కారణంగా విశాఖపట్నంలో ఇప్పటికే మున్సిపల్ ప్రాజెక్టుల నిర్మాణాలు మందగించాయి. ముఖ్యంగా రోడ్డు పనులు, పబ్లిక్ హాస్టళ్ల వంటి మునిసిపల్ ప్రాజెక్టులను నెమ్మదించాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే ఆలస్యమయ్యే కొద్దీ ఇళ్లు కొనుగోలు చేసే వారిలో విశ్వాసం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ డెవలపర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నైపుణ్యం కలిగిన సిబ్బంది కోసం.. స్కేల్-అప్ అప్రెంటిస్షిప్లు, కాంట్రాక్టర్-ఇన్స్టిట్యూట్ లింకేజీలు, ప్రోత్సాహకాలు వంటివి అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# సలసలగా మారుతున్న శింగనమల

అనంతపురం, డిసెంబర్ 8, శింగనమల నియోజకవర్గంలో టీడీపీ, వైసీపీలు పోటా పోటీగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా మూడేళు సమయం ఉండగానే శింగనమలలో ఎన్నికల హీట్ మొదలయిందని చెప్పాలి. ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ మంత్రి ఇద్దరూ చెరొక పార్టీ తరుపున కార్యక్రమాలను చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే శింగనమలలో ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిందంటున్నారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం రిజర్వడ్ నియోజకవర్గం. వచ్చే ఎన్నికల నాటికి ఇది రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంటుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ నియోజకవర్గం ఎలాగైనా మారే అవకాశముంది.అయితే శింగనమలలో గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన బండారు శ్రావణి విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై గెలుపొందారు. గతంలో ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట. ఆ తర్వాత వైసీపీకి అడ్డాగా మారింది. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన జొన్నలగడ్డ పద్మావతిని పక్కనపెట్టి జగన్ కొత్త ప్రయోగం చేశారు. ట్రక్కు డ్రైవర్ వీరాంజనేయులును పోటీకి దింపారు. రాష్ట్రమంతటా ప్రచారం చేసుకున్నారు. తాను ట్రక్కు డ్రైవర్ కు సీటు ఇచ్చనని, డబ్బులున్న వారికి ఇవ్వలేదని,సామాన్యులకు తమ పార్టీ పెద్దపీట వేస్తుందని పదే పదే చెప్పారు. కానీ శింగనమల ప్రజలు వైసీపీ అభ్యర్థిని ఆదరించలేదు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బండారు శ్రావణికే పట్టం కట్టారు.

# బాత్ రూమ్‌లో హార్ట్ ఎటాక్‌లు ఎందుకు ఎక్కువగా వస్తాయి..ఈ జాగ్రత్తలు అవసరం..!!



చాలా మంది గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందుతున్నారు. పరిశోధనల్లో ఈ మరణాల వెనుక అనేక కారణాలు గుర్తించారు. హార్ట్ ఎటాక్ తో మరణిస్తున్న వారికి వయసుతో సంబంధం ఉండటం లేదు. ఆరోగ్యంగా ఉన్నవారు సైతం సడన్ గా హార్ట్ ఎటాక్ కు గురవుతున్నారు. కాగా, బాత్ రూమ్ లో హార్ట్ ఎటాక్ తో మరణించే వారి సంఖ్య పెరుగుతోంది. దీన వెనుక బలమైన కార ణాలు ఉన్నాయి..వీటిని గమనించి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం నుంచి బయట పడవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. హార్ట్ ఎటాక్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. అయితే, బాత్ రూమ్ లో హార్ట్ ఎటాక్ వెనుక అనేక కారణాలను విశ్లేషిస్తున్నారు. బాత్ రూమ్‌లో మల విసర్జన చేసినప్పుడు లేదా మూత్ర విసర్జన చేసినప్పుడు శరీరంపై కొన్నిసార్లు ఒత్తిడి బాగా పడుతుంది. అయితే అలాంటప్పుడు గుండె కొట్టుకునే వేగంలో మార్పులు వస్తాయి. దీని వల్ల ఒక్కసారిగా గుండె కొట్టుకునే వేగం పెరిగి.. హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొందరు మలం లేదా మూత్ర విసర్జన చేసేట ప్పుడు శరీరంపై బాగా ఒత్తిడిని కలగజేస్తారు. మల విసర్జన చేసినప్పుడు బాగా ఒత్తిడితో చేస్తారు. ఎక్కువ సేపు మూత్రాన్ని ఆపుకున్నా కూడా విసర్జించేటప్పుడు బాగా ఒత్తిడిని కలగజేస్తారు. దీని వల్ల వేగస్ నాడిపై ఒత్తిడి పడి భారం పెరుగుతుంది. ఇది గుండె కొట్టుకునే వేగాన్ని గణనీయంగా పెంచుతుంది. దీంతో హార్ట్ ఎటాక్ సంభవిస్తుంది. ! కాగా, కొందరు మరీ చల్లగా లేదా మరీ వేడిగా ఉండే నీటితో స్నానం చేస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. దీనివల్ల శరీర ఉష్ణోగ్రతలో ఒక్కసారిగా భారీ మార్పులు వస్తాయి. దీని వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది హార్ట్ ఎటాక్‌కు కారణమవుతుంది. ఇక, కొందరు బెడ్ మీద నుంచి లేచి వెంటనే హడావిడిగా బాత్‌రూమ్‌కు పరుగెత్తుతారు. కానీ ఇలా చేయడం వల్ల ఒత్తిడి ఒక్కసారిగా పెరుగుతుంది. దీని వల్ల కూడా గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. బాత్ రూమ్‌లో మూత్రం లేదా మల విసర్జన చేసేటప్పుడు ఎక్కువ ఒత్తిడి కలగజేయకూడదు. అలాగే మలం, మూత్రాన్ని ఎక్కువ సేపు బంధించకూడదు. స్నానం చేసేటప్పుడు కాస్త గోరు వెచ్చగా ఉన్న నీటితోనే స్నానం చేయాలి. తలస్నానం చేసేటప్పుడు ముందుగా నీళ్లను తలపై కాకుండా కొన్ని నీళ్లను పాదాలపై పోసుకోవాలి. తరువాత నీళ్లను తలపై పోసుకుని స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల బాత్ రూమ్‌లో హార్ట్ ఎటాక్‌లు రాకుండా అడ్డుకోవచ్చు.

# స్టీల్ డబ్బాల్లో నిల్వ ఉంచకూడని ఆహార పదార్థాలు– ఫుడ్ పాయిజనింగ్

గతంలో అల్యూమినియం, స్టీల్ పాత్రలు అంతగా లభించేవి కావు. కాలానికి అనుగుణంగా మట్టి పాత్రలు పక్కకు వెళ్ళిపోయాయి. ఇప్పుడు అల్యూమినియం, స్టీల్ పాత్రలే కనిపిస్తున్నాయి. పల్లెటూళ్లలో కూడా ప్రజలు మట్టి పాత్రలను వదిలి, వంట కోసం ఎక్కువగా స్టీల్ వస్తువులనే వాడుతున్నారు. మట్టి పాత్రలతో పోలిస్తే, అల్యూమినియం, స్టీల్ పాత్రలు ఎక్కువ కాలం మనుగడలో ఉండటం వల్ల ప్రజలు వాటి వైపు మొగ్గు చూపుతున్నారు. కొన్ని రకాల ఆహార పదార్థాలను స్టీల్ పాత్రలలో నిల్వ చేయడం ప్రమాదకరమని మీకు తెలుసా?. స్టీల్ పాత్రలలో ఆహారాన్ని నిల్వ చేయడం వల్ల వాటి రుచి పాడవ్వడమే కాకుండా ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుంది. కొన్ని ఆహార పదార్థాలలో స్టీల్ తో రసాయన చర్యలకు గురయ్యే పదార్థాలు ఉంటాయి. పదార్థాలు ఉడికిస్తున్న కొద్దీ స్టీల్ పాత్రల్లో ఉండే కెమికల్స్ ఆహార పదార్థాల్లో కలుస్తుంటాయి. ఇది అనారోగ్యానికి గురి చేయడంతో పాటు ఆహార రుచిని మార్చగలదు. పోషక విలువలను తగ్గించి, ఫుడ్ పాయిజనింగ్ లేదా ఇతర కడుపు సమస్యలకు దారితీయవచ్చు. స్టీల్ పాత్రలలో నిల్వ చేయకూడని కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం.



పండ్లు వివిధ విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. స్టీల్ పాత్రలలో పండ్లను నిల్వ చేయడం వల్ల అవి త్వరగా పాడైపోతాయి. సహజంగా వచ్చే సువాసన కూడా కోల్పోతాయి. స్టీల్ లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు పండ్లలోని తేమను ఆవిరి చేయగలవు. ఇది పండ్లు త్వరగా కుళ్ళిపోవడానికి దారితీస్తుంది. భారతీయ వంటకాల్లో పచ్చళ్ళకు ప్రత్యేక స్థానం ఉంది. ఇవి త్వరగా పాడవ్వకుండా ఉప్పు, వివిధ మసాలా దినుసులు కలిపి ఎక్కువ కాలం నిల్వ చేస్తారు. పచ్చళ్లను స్టీల్ పాత్రలలో నిల్వ చేయకూడదు. ఎందుకంటే పచ్చళ్ళు రసాయనంగా స్పందించే సహజ ఆమ్లాలను కలిగి ఉంటాయి. దీనివల్ల స్టీల్ పాత్రలు తుప్పు పట్టి, అవి పచ్చళల్లో కలుస్తాయి. రుచి కూడా చెడిపోవచ్చు. పచ్చళ్ళ నాణ్యతను కాపాడుకోవడానికి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండటానికి, వాటిని ఎల్లప్పుడూ గాజు పాత్రలలోనే నిల్వ చేయాలి, ప్లాస్టిక్ పాత్రలలో వద్దు. పెరుగు మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. స్టీల్ పాత్రలలో పెరుగును నిల్వ చేయడం మంచిది కాదు. పెరుగులో స్టీల్ తో ప్రతికూలంగా స్పందించే కొన్ని పదార్థాలు ఉంటాయి. ఇది పెరుగు రుచిని పాడుచేసి, త్వరగా పాడయ్యేలా చేస్తుంది. అంతేకాక స్టీల్ పాత్రలలో పెరుగును నిల్వ చేయడం వల్ల త్వరగా పులిసిపోతుంది. పెరుగును ఎల్లప్పుడూ గాజు లేదా మట్టి పాత్రలలో నిల్వ చేయాలి. మట్టి పాత్రలు పెరుగును తాజాగా ఉంచడమే కాకుండా, దాని సువాసనను కూడా కాపాడుతాయి. తిరుపతిలో టోకెన్ల జారీ ఉండదు'' నిమ్మకాయ, టమాటో వంటి పుల్లని ఆహారాలు, సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, టమాటో వంటి వాటిలో సిట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. వీటిని స్టీల్ పాత్రలలో ఎక్కువ కాలం నిల్వ చేస్తే, అవి స్టీల్ తో ప్రతిస్పందించి విషపూరిత సమ్మేళనాలను ఏర్పరుస్తాయి. ఫలితంగా, ఆహారం చేదుగా మారి, శరీరంలో ఆమ్లత్వాన్ని పెంచుతుంది. టమాటో గ్రేవీ లేదా నిమ్మరసాన్ని స్టీల్ లో నిల్వ చేయడం వల్ల రుచి పాడవడమే కాకుండా, గ్యాస్ట్రిక్, గుండెల్లో మంట, అజీర్ణం వంటి కడుపు సమస్యలకు కూడా దారితీయవచ్చు.

# టమాటా, చిక్కుడుకాయ కూర ఇలా చేసి తింటే రుచితో పాటు ఈ బెనిఫిట్స్!

ప్రతిరోజు మనం తీసుకునే ఆహార పదార్థాలే మన శరీరానికి కావలసిన శక్తినిస్తాయి. ఇవి మన ఆరోగ్యాన్ని కాపాడటానికి దోహదం చేస్తాయి. మనం తీసుకునే ఆహారంలో కూరలు ఎక్కువగా తినడం శరీరానికి మేలు చేస్తుంది. కావలసిన పోషకాలను అందిస్తుంది. ఈరోజు మనం టమాటా చిక్కుడు కాయ కూర ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. టమాటా చిక్కుడు కాయల కూర వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను చూద్దాం. టమాటా చిక్కుడు కాయ కూర తయారు చేయడానికి కావలసిన పదార్థాలు గింజల చిక్కుడుకాయలు– అర కిలో చిన్న చిన్న ముక్కలుగా తుంచి పెట్టుకున్నవి టమాటాలు– పెద్దవి 4 పచ్చిమిరపకాయలు– 4 ఉల్లిపాయలు– రెండు అల్లం వెల్లుల్లి పేస్ట్– ఒక స్పూను పసుపు– అర స్పూను ఉప్పు– రెండు స్పూన్లు రుచికి తగినంత కారం– స్పూనున్నర మీరు తినే కారాన్ని బట్టి ధనియాల పొడి – ఒక స్పూను పోపు గింజలు– ఒక స్పూను నూనె– మూడు స్పూన్లు కొత్తిమీర– కొద్దిగా తయారీ విధానం ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టుకుని మూడు స్పూన్ల నూనె వేసి అందులో పోపు గింజలు వేసుకోవాలి. ఆపై అందులో ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు ముక్కలు వేసి కొద్దిగా మగ్గనివ్వాలి. ఆపై అందులో అల్లం వెల్లుల్లి గడ్డ పేస్ట్ ఒక స్పూన్ వేసి పచ్చివాసన పోయేవరకు ఫ్రై చేయాలి. ఆపై తుంచి పెట్టుకున్న గింజల చిక్కుడుకాయల ముక్కలు అందులో వేసి బాగా కలుపుకోవాలి. ఆపై మూతపెట్టి చిక్కుడుకాయలను మగ్గనివ్వాలి. ఇలా వండుకుంటే కూర బాగుంటుంది ఆ తర్వాత అందులో చిన్నగా కట్ చేసి పెట్టుకున్న టమాటా ముక్కలను కూడా యాడ్ చేసి కొద్దిసేపు మగ్గనివ్వాలి. తర్వాత హాఫ్ స్పూన్ పసుపు, రెండు స్పూన్ల ఉప్పు, ఒకటిన్నర స్పూను కారం వేసి బాగా కలుపుకొని మూతపెట్టి సిమ్లో పెట్టి బాగా ఉడికించుకోవాలి. టమాటాలో ఉన్న నీరంతా ఊరి చిక్కుడుకాయ ముక్కలు అంతా మెత్తగా ఉడుకుతాయి. ఒకవేళ టమాటాలో నీరు ఊరక పోతే కొద్దిగా వాటర్ యాడ్ చేసుకోవాలి. ఖనీలివతీవట ఃఎ రుచితో పాటు ఆరోగ్యానికి టమాటా, చిక్కుడుకాయ చిక్కుడుకాయ టమాట బాగా ఉడికిందని నిర్ధారించుకున్న తర్వాత అందులో ఒక స్పూను ధనియాల పొడి వేసుకోవాలి. ఆపై ఒక రెండు నిమిషాల పాటు ఉడకనిచ్చి స్టవ్ ఆఫ్ చేసుకుని వేడివేడి అన్నంలో వేసుకుని తింటే రుచి అద్భుతంగా ఉంటుంది. ఈ చిక్కుడుకాయ, టమాట కూర వల్ల కేవలం మన నోటికి రుచి మాత్రమే కాదు, మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి . టమాటా, చిక్కుడుకాయ కూరతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు టమాటాల లో విటమిన్ సి, విటమిన్ ఏ, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. చిక్కుడుకాయలలో ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల ఇది జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. బీపీ, షుగర్ నియంత్రించడానికి సహాయపడుతుంది. బరువు తగ్గటానికి కూడా చిక్కుడు బాగా ఉపయోగపడుతుంది.



# ఖాళీ కడుపుతో వీటిని తిని చూడండి..!!



మొలకెత్తిన పెసలు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా పరిగణిస్తారు. వీటిని మొలకెత్తించి లేదా నానబెట్టి తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపవుతాయని నిపుణులు చెబుతారు. విటమిన్లు, ఖనిజాలతో నిండిన మొలకెత్తిన పెసలు అనేక అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నానబెట్టడం వల్ల మొలకెత్తిన మూంగ్ దాల్ ను ఉదయమే ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల అదనపు ప్రయోజనాలు కలుగుతాయి. మొలకెత్తిన పెసలు జీర్ణక్రియకు ఎంతగానో సహాయపడతాయి. మొలకెత్తే ప్రక్రియ సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లను విడగొడుతుంది. తద్వారా శరీరం వాటిని సులభంగా జీర్ణం చేసుకుంటుంది. ఇది పొట్ట ఉబ్బరం, గ్యాస్‌ను తగ్గించడంతో పాటు, పోషకాలను మెరుగ్గా గ్రహించేలా ప్రోత్సహిస్తుంది. మొలకెత్తిన పెసలను రోజువారీగా తీసుకోవడం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇవి విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో పుష్కలంగా ఉంటాయి. మరిన్ని కనుగొనండి ఆరోగ్యం విటమిన్ ఆరోగ్య పప్పు ధాన్యాలు ఆరోగ్యానికి పెసలు విటమిన్లు " ముఖ్యంగా విటమిన్ సీ, విటమిన్ ఏ, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇది శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన చర్మం కోసం యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండే ఆహారం ముఖ్యం. మొలకెత్తిన పెసలు ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్‌తో సహా యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. ఇవి చర్మాన్ని ఫ్రీ-రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇందులో ఉండే విటమిన్ ఈ చర్మానికి పోషణ అందించి, కాంతిమంతంగా ఉండేలా చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి మొలకెత్తిన పెసలు ఉత్తమ ఎంపిక. వీటిలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడటంతో పాటు, కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది మొత్తం కేలరీల వినియోగాన్ని తగ్గిస్తుంది. అధిక ఫైబర్ ఆహారం ఆకలిని నియంత్రించి, ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. తద్వారా బరువు తగ్గడానికి, నిర్వహణకు గణనీయంగా సహాయపడుతుంది. ఇవి యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలను కలిగి ఉంటాయి. ఈ పోషకాలు రక్తపోటును నియంత్రించి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఫలితంగా గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారించినట్లవుతుంది. మొలకెత్తిన పెసలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో తోడ్పడతాయి. వాటి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (ఉఎ), అధిక ఫైబర్ దీనికి కారణం. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ వలన, ఇవి ఇతర అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల మాదిరిగా కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా, స్థిరంగా పెంచుతాయి. ఇది డయాబెటిస్ నియంత్రణకు ఎంతో ప్రయోజనకరం.

# 'తోటకూర చికెన్'.. ఇలా చేస్తే మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది..!

చికెన్ ను చాలామంది ఇష్టంగా తింటారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు చికెన్ ఫేవరెట్ ఫుడ్ గా ఉంటుంది. చికెన్ ను ఎన్ని రకాలుగా చేసుకున్నా టేస్టీగానే ఉంటుంది. మరి తోటకూర, చికెన్ కాంబోను ఎప్పుడైనా ట్రై చేశారా..? నోరూరించే తోటకూర చికెన్ ను ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇక్కడ చూద్దాం.. తోటకూరతో నోరూరించే కమ్మని 'చికెన్ కర్రీ' తయారు చేసుకోవడానికి గల పదార్థాలు ఓ సారి చూస్తే.. చికెన్ అరకిలో, తోటకూర తురుము నాలుగు లేదా ఐదు కప్పులు, నూనె తగినంత, ఎండుమిర్చి ఎనిమిది, ధనియాలు, కారం తగినంత, పసుపు తగినంత, ఉప్పు తగినంత, కొబ్బరి తురుము, ఉల్లిపాయలు, అల్లం వెల్లుల్లి పేస్టు రెండు స్పూన్ లు తీసుకోవాలి. తయారీ విధానం చూస్తే ముందుగా.. తోటకూరను శుభ్రంగా కడిగి చిన్నగా కట్ చేసుకోవాలి. ఉల్లిపాయలను కట్ చేసి పక్కన పెట్టుకోవాలి. ధనియాలను కచ్చాపచ్చాగా దంచుకోవాలి. అలాగే చికెన్?ను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టుకుని అందులో తగినంత నూనె వేసుకోవాలి. నూనె వేడెక్కాక అందులోనే ఎండుమిర్చి, ధనియాల పొడి వేసి వేయించుకోవాలి. అందులోనే ఉల్లిపాయ ముక్కలు వేసి బ్రౌన్ కలర్ వచ్చేంతవరకు వేయించుకోవాలి. అందులోనే అల్లం పేస్టు వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించాలి. ఆ మిశ్రమంలో కడిగిపెట్టుకున్న చికెన్, కారం, రుచికి సరిపడా ఉప్పు, పసుపు వేసి తగినన్ని వాటర్ వేసుకోవాలి. అలా కలిపి మూత పెట్టి చికెన్ ను ఉడికించుకోవాలి. అలా చికెన్ ముక్కలు 50 నుంచి 60 శాతానికి ఉడికే వరకూ కుకింగ్ చేసుకోవాలి. చికెన్ ఉడికించాక తోటకూరను వేయాలి. అలా కొద్దిసేపు ఉడికించుకోవాలి. తోటకూరలో నీరు పోయేంత వరకూ ఉడికించి అందులో కొబ్బరి తురుము వేస్తే సరి. ఘుమఘుమలాడే తోటకూర చికెన్ రెడీ అయినట్లే..



# స్పోర్ట్స్ న్యూస్

## ఓపెనింగ్ గిల్‌కు దక్కడమే న్యాయం.. సంజు శాంసన్ బ్యాటింగ్ ఆర్డర్ మార్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సూర్యకుమార్..!



భారత్-దక్షిణాఫ్రికా మధ్య మంగళవారం నుంచి టీ20 సిరీస్ మొదలుకానున్నది. ఐదు మ్యాచుల సిరీస్‌లో తొలి మ్యాచ్ కటక్ వేదికగా జరుగనున్నది. ఈ మ్యాచ్‌కు ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టీమ్ సెలక్షన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. టెస్టు, వన్డే సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్ టీ20 జట్టులో చోటు దక్కింది. అయితే, కటక్ టీ20లో శుభ్‌మన్ గిల్‌ను ఓపెనర్‌గా ఆడించనుండగా.. శాంసన్‌ను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో శాంసన్‌ను బ్యాటింగ్ ఆర్డర్ మార్పుపై వస్తున్న విమర్శలపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ స్పందించాడు. ఈ నిర్ణయం కేవలం ఫామ్ ఆధారంగా కాకుండా.. జట్టు కూర్పు, గిల్ పునరాగమనం ఆధారంగా తీసుకున్నట్లు తెలిపాడు.ఆసియా కప్‌లో దాదాపు ఒక సంవత్సరం తర్వాత శుభ్‌మాన్ గిల్ టీ20 ఫార్మాట్‌లో తిరిగి వచ్చాడు. టీమ్ మేనేజ్‌మెంట్ గిల్‌ను ఆల్ ఫార్మాట్ స్టార్‌గా భావిస్తున్నది. ఈ క్రమంలో గిల్ టీ20 జట్టులోకి తీసుకొని.. ఓపెనింగ్ బాధ్యతలను అప్పగించారు. సంజు విషయానికి వస్తే జట్టులోకి వచ్చిన సమయంలో టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. సంజు శాంసన్ జట్టులోకి కొత్తగా వచ్చిన సమయంలో టాప్ ఆర్డర్‌లో ఆడాడని.. ఓపెనర్‌గానూ మెరుగ్గా రాణించాడని తెలిపాడు. అయితే, శుభ్‌మన్ గిల్ శ్రీలంక సిరీస్‌లో సంజు కంటే ముందే ఓపెనర్‌గా ఆడాడని.. కాబట్టి ఆ స్థానం అతనికే దక్కడం న్యాయమని సూర్యకుమార్ చెప్పుకొచ్చాడు.టీ20 ఫార్మాట్‌లో ఓపెనర్లు మినహా మిగతా బ్యాటర్లు అందరూ ఏ స్థానంలోనైనా ఆడేందుకు సిద్ధంగా ఉండాలన్నాడు. తాము శాంసన్‌కు సరైన అవకాశాలు ఇచ్చామని.. ప్రస్తుతం మూడు నుంచి ఆరు వరకు ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు రెడీ ఉన్నాడని తెలిపారు. జట్టు అవసరాలకు తగ్గట్టుగా సౌలభ్యం ఉండడం చాలా ముఖ్యమని తెలిపాడు సూర్యకుమార్. గాయం నుంచి కోలుకున్న పాండ్యా తిరిగి జట్టులో చేరడంతో మరింత అదనపు బలాన్ని ఇస్తుందన్న సూర్య.. అతని అనుభవం, కొత్తతో బంతితో బౌలింగ్ చేయగల సామర్థ్యం జట్టుకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పాడు.త్వరలో జరుగనున్న ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టులో ప్లేయర్లు ఏ స్థానంలోనైనా ఆడేందుకు రెడీ ఉండాలన్న సూర్య.. బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు సహజమేనని చెప్పుకొచ్చాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో జరుగనున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు భారత్ పది టీ20లు ఆడనున్నది. ప్రస్తుతం జట్టు ప్రస్తుతం పెద్దగా మార్పులు చేసేందుకు ఇష్టపడడం లేదని, ప్రపంచకప్‌కి ముందు జట్టును అన్నిరకాలుగా తీర్చిదిద్దడంపైనే దృష్టి పెట్టినట్లుగా సూర్య తెలిపారు. రాబోయే సిరీస్‌లోనూ పెద్దగా మార్పులు చేయాలనుకోవడం లేదని.. ఎలాంటి క్రికెట్ ఆడాలనుకుంటున్నామో.. ప్రతీ సిరీస్‌కు ముందు అంచనా వేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పాడు.

## స్మృతి ఈజ్ బ్యాక్.. వివాహ రద్దు ప్రకటన తర్వాత నెట్స్‌లో ప్రాక్టీస్ మొదలు పెట్టిన స్టార్ క్రికెటర్

భారత మహిళా జట్టు క్రికెటర్ స్మృతి మంధాన సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ పెండ్లి రద్దైన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని స్మృతి, పలాశ్ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. పెళ్లి రద్దు ప్రకటన తర్వాత స్మృతి తొలిసారి మీడియాకు కనిపించారు. నెట్స్‌లో ప్రాక్టీస్‌ను షురూ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను స్మృతి మంధాన సోదరుడు శ్రవణ్ మంధాన ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు చేశారు.కాగా, ఈ ఏడాది భారత మహిళల ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన స్మృతి.. డిసెంబర్ 21 నుంచి 30 వరకు స్వదేశంలో శ్రీలంకతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ప్రాక్టీస్ మొదలు పెట్టింది. ఇందులో భాగంగానే నెట్స్‌లో ప్రాక్టీస్ షురూ చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోను స్మృతి సోదరుడు ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేశారు. ఈ ఫొటోకు లవ్ ఎమోజీలను జత చేశారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది. ఇది చూసిన ఫ్యాన్స్.. 'స్మృతి ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్లు పెడుతున్నారు.గత నెల 23న స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ వివాహం



వివాహం నిశ్చయమైన విషయం తెలిసిందే. వివాహ వేడుకలో భాగంగా హల్దీ, మెహందీ కార్యక్రమాలు సందడిగా సాగాయి. అయితే, పెళ్లికి సరిగ్గా ఒక్కరోజు ముందు మంధాన తండ్రి అనారోగ్యానికి గురై దవాఖాన పాలవడంతో ఆ కార్యక్రమం వాయిదాపడింది. ఆ తర్వాత పలాశ్ కూడా అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. ఈ కారణాలతో పెళ్లిని తాత్కాలికంగా నిలిపివేసినట్లు అప్పట్లో ప్రకటించారు. ఇక పెళ్లి రద్దైన రెండు వారాల తర్వాత ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా వేర్వేరుగా పోస్టులు పెట్టి తమ పెండ్లి రైద్దెందని ప్రకటించారు.'గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు సాగుతున్నాయి. దీనిపై నేను మాట్లాడాల్సిన సమయం ఆసన్నమైంది .నా గురించి అన్ని గోప్యంగా ఉండాలనే భావించే వ్యక్తిని. నా వివాహం రైద్దెందని స్పష్టం చేయదలుచుకున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. మా ఇరు కుటుంబాల గోప్యతను గౌరవించి ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని అభ్యర్థిస్తున్నా' అని స్మృతి ఇన్‌స్టాలో షేర్ చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చింది. వివాహం రైద్దెనా ఇకపై తన దృష్టంతా క్రికెట్ మీదే నిలుపుతానని, దేశానికి అత్యున్నత స్థాయిలో మరిన్ని ట్రోఫీలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొంది. పలాశ్ సైతం ఇన్‌స్టాలో ఈ విషయాన్ని ప్రకటించాడు.

## శుభ్‌మన్ గిల్ నీకు ఇదే లాస్ట్ ఛాన్స్: ఇర్ఫాన్ పఠాన్

సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక సలహా ఇచ్చాడు. టీ20ల్లో చోటును పదిలం చేసుకునేందుకు ఇదే మంచి అవకాశమని తెలిపాడు. సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. కటక్ వేదికగా తొలి టీ20 జరగనుంది.మెడనొప్పితో టెస్ట్, వన్డే సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్.. టీ20 సిరీస్‌తో జట్టులోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ క్రమంలోనే శుభ్‌మన్ గిల్‌కు పఠాన్ విలువైన సలహా ఇచ్చాడు. టీ20 ప్రపంచకప్ 2026 ముందు జరుగుతున్న ఈ సిరీస్‌లో రాణించి విమర్శలకు బదులివ్వాలని తెలిపాడు.'శుభ్‌మన్ గిల్ టీ20 ఫార్మాట్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకోవాలి. అతను మూడు ఫార్మాట్ల క్రికెట్ ఆడగలడు. టీ20ల్లో అతని సామర్థ్యం ఏంటో ఐపీఎల్‌లో మనమంతా చూశాం. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు అతనికి మంచి అవకాశం. అతనిపై కొంత ఒత్తిడి ఉంటుంది. కానీ అతను గొప్ప ఆటగాడు. ఈ సిరీస్‌లో అతను రాణిస్తాడని ఆశిస్తున్నా. గాయం నుంచి కోలుకున్న తర్వాత ధర్మశాల వంటి పేస్, బౌన్స్ పిచ్‌లపై అతనికి పరుగులు చేసే అవకాశం లభించనుంది.ఇక ఈ సిరీస్‌లో బుమ్రాతో కలిసి బౌలింగ్ చేసే రెండో పేసర్ ఎవరో చూడాలనుకుంటున్నాను. అర్ష్‌దీప్ సింగ్ వంటి బౌలర్లు హార్దిక్ పాండ్యాతో కలిసి బౌలింగ్ చేయవచ్చు. ప్రపంచకప్ ముందు వారి ప్రదర్శన చాలా కీలకం. ఇక హార్దిక్ పాండ్యాతో ఫినిషర్ పాత్ర పోషించే బ్యాటర్ ఎవరా? అనేది తెలుసుకోవాలనుకుంటున్నా. ప్రపంచకప్‌ను నిలబెట్టుకోవడానికి లోయరార్డర్ బ్యాటర్ ఫామ్‌లో ఉండటం కీలకం. హార్దిక్ పాండ్యాతో కలిసి ఆటను ముగించగల మరో బ్యాటర్‌పై నా దృష్టి ఉంటుంది.'అని ఇర్ఫాన్ ఠాన్ చెప్పుకొచ్చాడు.దు టీ20ల సిరీస్‌లో భాగంగా కటక్ వేదికగా మంగళవారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్‌తో పాటు సౌతాఫ్రికా అమీతుమీ తేల్చుకోనున్నాయి. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది. టీ20ల్లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అదే దూకుడు కనబర్చాలని భావిస్తుండగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌కు దిమ్మతిరిగే షాకివ్వాలని సౌతాఫ్రికా పట్టుదలతో ఉంది. దాంతో ఈ తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## కోహ్లీ, రోహిత్ కాదు.. పాకిస్థానీల గుండెల్లో గుబులు పుట్టించిన భారత క్రికెటర్ అతనే!



ఈ ఏడాది (2025) కూడా భారత్ క్రికెట్‌లోకి ఎంతో మంది యువ ఆటగాళ్లు తారా జువ్వలా దూసుకొచ్చారు. తమకే సాధ్యమైన ఆటతీరుతో యావత్ ప్రపంచాన్ని ఆకట్టుకున్నారు. ఎంతలా అంటే శత్రు దేశం పాకిస్థాన్‌లో కూడా చర్చించుకునే రేంజ్‌లో చెలరేగారు. ఈ ఏడాది భారత్, పాకిస్థాన్ జట్లు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ 2025 టోర్నీల్లో మొత్తం నాలుగు సార్లు తలపడ్డాయి. ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనూ భారత్ విజయం సాధించి తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.ఆసియా కప్ 2025లో మూడు మ్యాచ్‌లకు మూడు భారత జట్టే గెలిచింది. ఈ టోర్నీలో 25 ఏళ్ల అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 44.85 సగటు, 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఒక మ్యాచ్‌లో 13 బంతుల్లో 31 పరుగులు చేసిన అభిషేక్ శర్మ.. మరొక మ్యాచ్‌లో 39 బంతుల్లోనే 74 పరుగులు చేసి పాకిస్థాన్ బౌలర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. దాంతో అతని పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగింది.ముఖ్యంగా పాకిస్థాన్ అభిమానులు అభిషేక్ శర్మ బ్యాటింగ్‌కు ఫిదా అయ్యారు. అతని గురించి తెలుసుకునేందుకు తెగ ఆసక్తి కనబర్చారు. ఎంతలా అంటే పాకిస్థాన్‌లో గూగుల్ వేదికగా అత్యధికంగా సెర్చ్ చేసిన ఆటగాడిగా అభిషేక్ శర్మ నిలిచాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. పాకిస్థాన్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్-5 ఆటగాళ్లలో అభిషేక్ శర్మ మాత్రమే ఇతర దేశ ఆటగాడు.

ఈ ఏడాది(2025) పాకిస్థాన్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన అథ్లెట్ల జాబితా:

అభిషేక్ శర్మ (భారత క్రికెటర్)హసన్ నవాజ్ (పాకిస్థాన్ క్రికెటర్)ఇర్ఫాన్ ఖాన్ నియాజీ (పాకిస్థాన్ క్రికెటర్)సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్థాన్ క్రికెటర్)ముహమ్మద్ అబ్బాస్ (పాకిస్థాన్ క్రికెటర్)టాప్ లేపిన టీనేజ్ సెన్సేషన్..భారత్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన ఆటగాళ్లలో టీనేజ్ సెన్సేషన్, 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ అగ్రస్థానంలో నిలిచాడు. ఈ ఏడాదే ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ.. 35 బంతుల్లోనే సెంచరీ బాది ఈ ఘనతను అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఐపీఎల్ ప్రదర్శనతో ఐపీఎల్ అండర్ 19 జట్లకు ప్రాతినిథ్యం వహించిన సూర్యవంశీ అక్కడ కూడా సత్తా చాటాడు. ఈ జాబితాలోఅభిషేక్ శర్మ మూడో స్థానంలో నిలిచాడు.భారతదేశంలో అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్-10 ప్రముఖుల్లో ఎక్కువమంది క్రికెటర్లే ఉన్నారు. మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌ను గెలవడంలో కీలక పాత్ర పోషించిన జెమీమా రోడ్రిగ్స్, ఐపీఎల్ సెన్సేషన్స్ ప్రియాన్ష్ ఆర్య, షేక్ రషీద్, ఆయుష్ మ్హాత్రే ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

ఈ ఏడాది(2025)భారత్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన ప్రముఖుల జాబితా

వైభవ్ సూర్యవంశీప్రియాన్ష్ ఆర్యఅభిషేక్ శర్మషేక్ రషీద్జెమీమా రోడ్రిగ్స్ఆయుష్ మ్హాత్రేస్మృతి మంధానకరుణ్ నాయర్ ఉర్విల్ పటేల్విఘ్నేష్ పుత్తూరు

## తొలి టీ20కి ముందు టీమిండియాకు భారీ జరిమానా!



సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియాపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) చర్యలు తీసుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో టీమిండియా స్లో ఓవర్‌రేట్‌కు కారణమైంది. నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. దాంతో రూల్స్ ప్రకారం సర్కిల్ బయట ఒక ఫీల్డర్ లేకుండానే ఆటను కొనసాగించింది. తాజాగా ఈ తప్పిదంపై ఐసీసీ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంది. భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటనను విడుదల చేసింది.'డిసెంబర్ 3న రాయ్‌పూర్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో స్లో ఓవర్ రేట్‌కు కారణమైన టీమిండియా ఆటగాళ్లకు జరిమానా విధించాం. మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత కోసాం. సమయ తగ్గింపులను పరిగణలోకి తీసుకున్న తర్వాత భారత్ నిర్ణీత సమయం కంటే రెండు ఓవర్లు తక్కువగా వేసింది. ఈ తప్పిదాన్ని భారత వన్డే కెప్టెన్ కేఎల్ రాహుల్ అంగీకరించారు. దాంతో తదుపరి విచారణ లేకుండానే ఐసీసీ ఎలైట్ ప్యానెల్ మ్యాచ్ రిఫీ రిచీ రిచర్డ్‌సన్ భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో కోత కోస్తూ చర్యలు తీసుకున్నారు.ఐసీసీ రూల్స్‌లోని ఆర్టికల్ 2.22 ప్రకారం నిర్ణీత సమయంలో ఓవర్లు పూర్తి చేయకపోతే.. ఓవర్‌కు 5 శాతం చొప్పున జరిమానా విధిస్తారు. ఈ లెక్కన భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత పడింది. ఫీల్డ్ అంపైర్లు రాడ్ టక్కర్, రోహన్ పండిట్, థర్డ్ అంపైర్ సామ్, ఫోర్త్ అంపైర్ జయరామన్ ఫిర్యాదు మేరకు మ్యాచ్ రిఫరీ ఈ చర్యలు తీసుకున్నారు. ఈ సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకుంది. రెండో వన్డేలో ఓడినా.. ఆఖరి మ్యాచ్ గెలిచి భారత్ సిరీస్‌ను సొంతం చేసుకుంది. రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీతో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అందుకున్నాడు.

## ఓటమి బాధ్యత ప్రతి ఒక్కరిది.. ప్రజలు గుర్తించాలి: రవిశాస్త్రి

భారత గడ్డపై దక్షిణాఫ్రికా దాదాపు 25 సంవత్సరాల తర్వాత టెస్ట్ సిరీస్‌లో విజయం సాధించింది. 1999-2000 సంవత్సరంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా.. భారత్‌ను 2-0 తేడాతో ఓడించింది. మళ్లీ ఇటీవల ముగిసిన టెస్ట్ సిరీస్‌లోనూ అదే ఫలితం సాధించింది. అయితే టెస్ట్ సిరీస్‌లో ఓటమికి భారత్ వన్డే సిరీస్‌లో ప్రతీకారం తీర్చుకుంది. వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో నెగ్గి సఫారీలను చిత్తు చేసింది. అయితే టెస్ట్ సిరీస్‌లో ఓటమికి చాలా మంది ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని విమర్శించారు. తాజాగా దీనిపై మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి స్పందించారు. ఓటమికి బాధ్యత ప్రతి ఒక్కరిదని.. కేవలం ఒకరిని నిందించడం సరైనది కాదని రవిశాస్త్రి ఓ యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించారు.చట్టపరమైన సలహా సేవలు భద్రతా పరికరాలు రాజకీయ విశ్లేషణ కోర్సులు "ఇలాంటి ఫలితాలు వచ్చినప్పుడు ఆటగాళ్లది కూడా బాధ్యత ఉందని ప్రజలు గుర్తించాలి. కేవలం ఒక వ్యక్తిని టార్గెట్ చేయడం కరెక్ట్ కాదు. గతంలో నా విషయంలోనూ అదే జరిగింది. ఆ అనుభవంతోనే నేను మాట్లాడుతున్నా. ఓటమికి ఆటగాళ్లు కూడా బాధ్యత తీసుకొని.. వైఫల్యాలను అంగీకరించాలి.




# వారణాసి గ్లింప్స్ పై సూపర్ హిట్ డైరెక్టర్ కామెంట్..!

సూపర్ స్టార్ మహేష్ రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న వారణాసి సినిమా గ్లింప్స్ తోనే సెన్సేషన్ సృష్టించింది. సినిమా గురించి చిన్న హింట్ ఇస్తూ జక్కన్న చేసిన ప్లానింగ్ అంతా ఇంతా కాదు. రామోజీ ఫిల్మ్ సిటీ అంతా సూపర్ స్టార్ ఫ్యాన్స్ తో నిండిపోయేలా ఈవెంట్ ని గ్రాండ్ సక్సెస్ చేశారు. ఐతే మహేష్ వారణాసి గ్లింప్స్ పై ఇప్పటికే చాలామంది డైరెక్టర్స్ రెస్పాండ్ అవ్వగా లేటెస్ట్ గా సక్సెస్ మిషన్ అనిల్ రావిపూడి కూడా తన రెస్పాన్స్ చెప్పారు. ప్రతి షాట్ షాక్ అయ్యేలా.. వారణాసి గ్లింప్స్ చూసిన తర్వాత మహేష్ కి కాల్ చేసి చాలాసేపు మాట్లాడానని అన్నారు అనిల్ రావిపూడి. గ్లింప్స్ అంత భారీగా ఉంటుందని తాను ఊహించలేదని అన్నారు. వారణాసి గ్లింప్స్ లో ప్రతి షాట్ తనను షాక్ అయ్యేలా చేసిందని అన్నారు అనిల్ రావిపూడి. ప్రతి ఫ్రైం ట్రైం ట్రావెలర్ గా అనిపించిందని.. రాజమౌళి నుంచి మరో అద్భుతమైన ప్రాజెక్ట్ వస్తుందని గ్లింప్స్ చూశాక అర్థమైందని అనిల్ రావిపూడి అన్నారు. కమల్ హాసన్ రాజమౌళి ఈ సినిమా మొదలు పెట్టి ఏడాది అవుతున్నా సినిమా గురించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదని ఫ్యాన్స్ కాస్త అప్సెట్ అయ్యారు. కానీ నవంబర్ 15న గ్లోబ్ ట్రొట్టర్ ఈవెంట్ గా వారణాసి టైటిల్ రివీల్ ఇంకా గ్లింప్స్ రిలీజ్ చేసి ఫ్యాన్స్ ని ఖుషి చేశారు. ఈ ఈవెంట్ కోసం ఫ్యాన్స్ అందరికీ పాస్ పోర్ట్ అందించారు. ఆ రోజంతా కూడా సూపర్ ఫ్యాన్స్ ఒక రేంజ్ లో హంగామా చేశారు. ఇక టైటిల్ గ్లింప్స్ తో సినిమాపై మరింత అంచనాలు పెంచుకున్నారు ఫ్యాన్స్. ఇంటర్నేషనల్ వైడ్ రిలీజ్.. రాజమౌళి వారణాసి సినిమా 2027 సమ్మర్ రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు. రాజమౌళి సినిమా కాబట్టి అది చెప్పిన డేట్ కి వస్తుందని చెప్పడం కష్టం.



ఈసారి వారణాసి సినిమాను ఇంటర్నేషనల్ వైడ్ రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు జక్కన్న. అంతేలాదు ఆర్.ఆర్.ఆర్ కేవలం సాంగ్ ఒక్కటే ఆస్కార్ తెచ్చుకోగా వారణాసి సినిమా అన్ని విభాగాల్లో నామినేట్ అయ్యేలా టార్గెట్ చేస్తున్నారు. వారణాసి సినిమాలో మహేష్ సరసన ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. సినిమాలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ కుమారన్ కుంభ రోల్ లో నటిస్తున్నారు. వారణాసి సినిమాకు కీరవాణి మ్యూజిక్ మరో హైలెట్ కానుంది. ఈ సినిమా గ్లింప్స్ లోనే తెర మీద రుద్ర పాత్రలో మహేష్ బాబు నటనకు బిజీఎం కూడా నెక్స్ట్ లెవెల్ అందించారు కీరవాణి. అంతేకాదు సినిమా నుంచి రిలీజైన సంచారి సాంగ్ సూపర్ హిట్ కాగా కుంభ సాంగ్ కూడా ట్రెండింగ్ లో ఉంది.

# రామ్, భాగ్యశ్రీ.. ఎన్నిసార్లు చెప్పినా మళ్లీ..



: ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బొర్సే రిలేషన్ షిప్ లో ఉన్నారని కొన్ని నెలలుగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. వీరిద్దరూ కలిసి ఇటీవల ఆంధ్రా కింగ్ తాలూకా మూవీలో నటించగా.. ఆ సినిమా షూటింగ్ సమయంలోనే రామ్, భాగ్యశ్రీ మధ్య సాన్నిహిత్య సంబంధం పెరిగిందని రూమర్స్ స్ప్రెడ్ అవుతున్నాయి. అది కాస్త స్నేహబంధం దాటి.. ప్రేమగా మారిందని పుకార్లు వినపడుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఆ విషయంపై రామ్, భాగ్యశ్రీ రెస్పాండ్ అయ్యారు. ఆంధ్రా కింగ్ తాలూకా ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో స్పందించారు. తామిద్దరం మంచి ఫ్రెండ్స్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేవలం ఫ్రెండ్ షిప్ రిలేషన్ ఉందని చెప్పారు. తాను సినిమా కోసం లవ్ సాంగ్ రాసినప్పటి నుంచి రూమర్స్ మొదలయ్యాయని రామ్ తెలిపారు. భాగ్యశ్రీపై ప్రేమతో పాట అంత బాగా రాశానని అనుకుంటున్నారని, కానీ హీరోయిన్ ను సెలెక్ట్ చేయకముందే రాశానని చెప్పారు. ఆ తర్వాత ఆయన అంటే తనకు ఎంతో గౌరవమని, అంతకు మించి తమ మధ్య ఎలాంటి సంబంధం లేదని భాగ్యశ్రీ పేర్కొన్నారు. అంత క్లారిటీగా ఇద్దరూ చెప్పినా కూడా.. నెట్టింట మాత్రం రిలేషన్ షిప్ ఉందని రూమర్లు ఇంకా చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. త్వరలోనే ఇద్దరూ ప్రకటిస్తారని కొందరు నెటిజన్లు ఇప్పుడు కూడా సోషల్ మీడియాలో పుకార్లను స్ప్రెడ్ చేస్తున్నారు. వారిద్దరి మధ్య కెమిస్ట్రీని ఉదాహరణగా చూపిస్తూ.. రూమర్లను వైరల్ చేస్తున్నారు. కమల్ హాసన్ నిజానికి ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ.. నవంబర్ 28వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆడియన్స్ తోపాటు విమర్శకులను సినిమా ఆకట్టుకోగా.. బాక్సాఫీస్ వద్ద మాత్రం అనుకున్న స్థాయిలో వసూళ్లు సాధించలేదు. రీసెంట్ గా సడెన్ గా నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 తాండవం వాయిదా పడడంతో రామ్, భాగ్యశ్రీ మూవీకి మరో ఛాన్స్ వచ్చినట్లైంది. దీంతో వారిద్దరూ సినిమా పోస్ట్ ప్రమోషన్స్ లో పాల్గొన్నారు. అందుకు సంబంధించిన ఈవెంట్స్ లో రామ్, భాగ్యశ్రీ.. నవ్వుతూ సరదాగా కనిపించారు. ఫ్రెండ్స్ అంటే క్లోజ్ గా ఉండకూడదా.. సరదాగా ఉండకూడదా.. ఉండొచ్చు కదా.. కానీ దాన్ని బేస్ గా తీసుకుని వారి మధ్య సమ్ థింగ్ సమ్ థింగ్ నిజంగా ఉందని కామెంట్లు పెడుతున్నారు. ఎన్నిసార్లు క్లారిటీ ఇస్తున్నా కూడా రూమర్స్ స్ప్రెడ్ చేస్తూనే ఉన్నారు. అవి మరెప్పుడు ఆగుతాయో వేచి చూడాలి.,

# సావిత్రి ప్రతిభకు తగ్గ అవకాశాలు ఇవ్వలేదు:





"గ్లామర్ ఇండస్ట్రీలో మహిళల సామర్థ్యానికి తగ్గ ప్రోత్సాహం లేదు!" అని అన్నారు ఉలగనాయగన్ కమల్ హాసన్. ఆరోజుల్లో 'మహానటి' సావిత్రిలోని అపార దర్శకత్వ ప్రతిభపై ప్రశంసలు కురిపించిన కమల్ హాసన్, ఆమె స్థాయికి తగ్గట్టు దర్శకత్వంలో పరిశ్రమ అవకాశాలు కల్పించలేదని అన్నారు. అప్పట్లో సావిత్రి తాను కలిసి పని చేసిన చాలా మంది దర్శకుల కంటే ప్రతిభావంతమైన దర్శకురాలు అని అన్నారు. వారిని మించిన ట్యాలెంట్ ఉంది.. కానీ పురుషాధిక్య ప్రపంచంలో ఆమె ఎదగలేదని కూడా కమల్ హాసన్ వ్యాఖ్యానించారు. సావిత్రిని తన తల్లితో సమానంగా అభిమానించే వ్యక్తిగా కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలు చేసారు. మనోరమ హోర్టస్ ఉత్సవంలో సావిత్రి దర్శకత్వ ప్రతిభను కమల్ ప్రశంసించారు. కేవలం సావిత్రి విషయంలోనే కాదు, చాలా మంది మహిళా ప్రతిభావంతులకు పురుషాధిక్య ప్రపంచంలో అవకాశాలు లేవని కమల్‌హాసన్ అన్నారు. సావిత్రి ఆరోజుల్లో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారో కూడా కమల్ మాట్లాడారు. లింగ విభేధం ఎప్పుడూ ఉంది. మహిళలకు ఆరోజుల్లో సరైన అవకాశాలు లేవని కూడా కమల్ అభిప్రాయపడ్డారు. నాటి రోజులతో పోలిస్తే ఇప్పుడు లింగ భేధంతో పని లేకుండా అవకాశాలున్నాయని అన్నారు. ముఖ్యంగా దర్శకత్వ శాఖలో నిరూపించడానికి మహిళలకు లింగ భేధం సమస్యగా మారిందని కూడా వ్యాఖ్యానించారు. కెమెరా వెనుక మహిళలకు అవకాశాలను పరిమితం చేసే పురుషాధిక్య సంస్కృతిని ఎత్తి చూపారు కమల్. సావిత్రి 'చిన్నారి పాపలు'(1968) చిత్రంతో దర్శకురాలిగా అరంగేట్రం చేసారు. ఆ తరువాత దానిని తమిళంలో 'కుళంతై ఉల్లం' పేరుతో సావిత్రి రీమేక్ చేసారు. స్వీయ దర్శకత్వంలో ఈ సినిమాని తెరకెక్కించారు. పాపులర్ నటులతో కలిసి పని చేసిన సావిత్రి దర్శకురాలిగా కథ చెప్పడంలో ఎంతో ప్రతిభ కనబరిచినా కానీ ఆ తర్వాత అవకాశాలు రాలేదని కమల్ అన్నారు. మేల్ డామినేటెడ్ పరిశ్రమను మ్యానేజ్ చేయడానికి సావిత్రి మూగగా నటించాల్సి వచ్చిందని కూడా తెలిపారు. నటీమణుల సామర్థ్యానికి తగ్గ పాత్రలు ఆఫర్ చేయకపోయినా తక్కువ స్థాయి పాత్రలలో నటిస్తున్నారని అన్నారు. సినిమాల విజయంపై మహిళా ప్రేక్షకుల ప్రభావం గురించి కూడా కమల్ హాసన్ విశ్లేషించారు. మహిళలు థియేటర్లకు రాకపోతే సినిమా బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా నిలబడదని, పరిశ్రమ బాక్సాఫీస్ ఫలితాలను నిర్ధేశించేది మహిళలేనని అన్నారు. కమల్ హాసన్ చివరిసారిగా మణిరత్నం 'థగ్ లైఫ్'లో నటించారు. దీనికి మిశ్రమ సమీక్షలు వచ్చినా కమల్ హాసన్ అద్భుత నటనకు ప్రశంసలు కురిసాయి స్టంట్ కొరియోగ్రాఫర్ అన్బరివ్ దర్శకత్వం వహించే తాజా చిత్రంలోను కమల్ నటించనున్నారు. అలాగే సూపర్‌స్టార్ రజనీకాంత్ ^ బ్యానర్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ లో కమల్ స్వయంగా నిర్మిస్తున్నాడు.



# మ్యాక్సీ డ్రెస్ లో మెస్మరైజ్ చేస్తున్న దీపిక.. ఖరీదు తెలిస్తే షాక్!

సాధారణంగా సెలబ్రిటీలు లగ్జరీ లైఫ్ ను అనుభవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే అందులో భాగంగానే ఎప్పటికప్పుడు తమ కారు కలెక్షన్స్ , వాడే వస్తువుల కలెక్షన్ తో అందరినీ ఆశ్చర్యపరచడమే కాకుండా తాము ధరించే దుస్తులతోనే కాదు వాటి ధరలతో కూడా అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే బాలీవుడ్లో అగ్ర కథానాయకగా పేరు సొంతం చేసుకొని.. ఇప్పుడు తెలుగు చిత్రాలలో కూడా నటించి పాన్ ఇండియా హీరోయిన్గా పేరు సొంతం చేసుకున్న దీపికా పదుకొనే కూడా ఆ జాబితాలోకి చేరిపోయింది. ంశ్రీబనీ ఖీవజీట – పుకార్లపై స్పందించిన పలాశ్.. కఠిన చర్యలు తప్పవంటూ! ఎప్పటికప్పుడు ట్రెండీ ఔట్ఫిట్ తో దర్శనం ఇచ్చే ఈ ముద్దుగుమ్మ తాజాగా మరో మ్యాక్సీ డ్రెస్ ధరించి అభిమానులను సర్ప్రైజ్ చేసింది. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ డ్రెస్ ఖరీదు తెలిసి అభిమానులే కాదు నెటిజన్స్ కూడా ఆశ్చర్యపోతున్నారు. డ్రెస్ తో పాటు ఆమె చేతిలో పట్టుకున్న బ్యాగ్ ఖరీదు కూడా అందరిని ఆశ్చర్యపరుస్తోంది. మరి లగ్జరీ మెయింటైన్ చేస్తున్న దీపిక.. తాజాగా తను వేసుకున్న డ్రెస్, పట్టుకున్న బ్యాగ్ ఖరీదు ఎంతో ఇప్పుడు చూద్దాం దీపికా పదుకొనే తాజాగా మాగ్డా బుట్రిమ్ హై నెక్ బ్రౌన్ కలర్ మ్యాక్సీ డ్రెస్ ధరించింది. వింటేజ్ స్టైల్ లో ఓవర్ సైజ్డ్ లెదర్ జాకెట్ తో స్టైల్ చేసింది. ఈ మ్యాక్సీ డ్రెస్ ఖరీదు అక్షరాలా రూ.1,80,600. అలాగే తన చేతిలో లూయిస్ విట్టన్ సైడ్ ట్రంక్ బ్యాగును ధరించింది. దీని విలువ అక్షరాలా రూ.3,50,000. ముఖ్యంగా ఈ బ్యాగు ఆమెకు ఒక క్లాసిక్ రిచ్ లుక్కును అందిస్తోంది అని చెప్పవచ్చు. ఇక బ్లాక్ కలర్ హై హీల్డ్ బూట్లు ధరించిన ఈమె బంగారు వర్ణం కలిగిన బ్రాస్ లెట్ లతో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. ముఖ్యంగా ఆకట్టుకుంటున్న చెవి దిద్దులు మరింత హైలెట్గా నిలిచాయి. అంతేకాదు లూజ్ హెయిర్ తో తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక దీపిక పదుకొనే తన ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇవి చూసిన నెటిజెన్స్ దీపిక లగ్జరీకి ఈ వస్తువులే నిదర్శనం అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక దీపిక విషయానికి వస్తే.. బాలీవుడ్ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న ఈమె వరుస సినిమాలు చేస్తూ బాలీవుడ్ లో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటున్న హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి 2898ంఆ చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. కల్కి సీక్వెల్ నుండి తప్పుకొని విమర్శలు ఎదుర్కొంది. అలాగే స్పిరిట్ నుండి సందీప్ రెడ్డి వంగా ఈమెను తప్పించడంతో ఈ విషయం మరింత హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు బాలీవుడ్లో పలు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఈమె తాజాగా అట్లీ, అల్లు అర్జున్ కాంబినేషన్లో వస్తున్న సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**